76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

రాజధాని వార్తలు దినపత్రికలో
పనిచేయుటకు సబ్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్వర్టైజ్‌మెంట్
ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్‌లు కావలెను
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన
జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless

Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
ఏపీలో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద వైద్యులు,
సంతానరాహిత్య సమస్యలకు
సంప్రదించండి
ph : 90329 90138, 93939 90138
email :dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
Visakhapatnam

అమరావతి సంపుటి : 4 సంచిక 16, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ‘ రాజధాని’ తొలి తెలుగు వార పత్రిక సోమవారం 14 - ఆదివారం 20 జనవరి, 2019

వివరాలు2లో...



భారతీయ చిత్రాల ఆత్మ మృణాల్‌సేన్

వివరాలు3లో...



మానవత్వం మహోన్నతం

వివరాలు4లో...



కేబుల్ వినియోగదారుల హక్కులు

వివరాలు4లో...



9న ‘ఎన్టీఆర్’ విడుదల

### సాగునీటి లోటుతో
# ముందుకుసాగని రబీ

- రాష్ట్రంలో 65 శాతం నాట్లు
- గుంటూరు జిల్లాలో 35శాతం
- కృష్ణా 63శాతం



**రాజధాని వార్తలు బ్యూరో– అమరావతి:** రబీసీజన్‌లో సాగు పనులు ముందుకు కదలడంలేదు. సీజన్ ఆరంభమై మూడునెలలు గడిసినప్పటికీ కేవలం అరవై ఐదుశాతం మాత్రమే నాట్లు వేయగలిగారు. పలు జిల్లాల్లో సాగునీటికి రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈనేపథ్యంలో సాగు పనులు వేగంగా చేయలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రబీసీజన్‌లో 23.43లక్షల హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే ఇప్పటివరకు 15.24లక్షల హెక్టార్లలో మాత్రమే సాగుపనులు చేయగలిగారు. అంటే 65శాతం పనులనే పూర్తి చేశారు. సాగునీటి వనరులు లభించకపోవడం వలన పనులు నత్తనడకన సాగుతున్నాయి. వరిపంట 7.45లక్షల హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా 3.37లక్షల హెక్టార్లలో మాత్రమే నాట్లు వేశారు. అలాగే మినుము 3.52లక్షల హెక్టార్లలకుగాను 2.10లక్షల హెక్టార్లలో, పెసలు1.32లక్షల హెక్టార్లకుగాను 65వేల హెక్టార్లలో, వేరుశనగ 84వేల హెక్టార్లకుగాను 45వేల హెక్టార్లలో సాగు చేశారు. పొగాకు లక్షహెక్టార్లకుగాను 75వేల హెక్టార్లలో, మిర్చి 26వేల హెక్టార్లకుగాను 13వేలహెక్టార్లలో సాగు చేశారు. ఈశాన్య రుతుపవనాల వలన ఆశించినస్థాయిలో వర్షాలు కురవలేదు. పైగా రిజర్వాయర్‌లలో నీటిమట్టం పడిపోతూ ఉన్నందున సాగునీటి వనరులకు కొరత ఏర్పడింది. పైగా భూగర్భజలాలు కూడా అడుగంటుతున్నాయి. ప్రధానంగా రాయలసీమలో ఉన్న అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరులతోపాటు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో నీటి కొరత ఎక్కువగా ఉంది. దీంతో రబీసాగుకు పెను ఆటంకాలు కలుగుతున్నాయి. ప్రధానంగా వరిసాగు సగానికి సగం పడిపోయింది. 7.45లక్షల హెక్టార్లలో సాగు చేయాల్సిఉండగా కేవలం 3.37లక్షల హెక్టార్లలోనే నాట్లు వేశారు. దీంతో వరిదిగుబడులపై పెను ప్రభావం చూపుతుందని విశ్లేషకులు అంటున్నారు. అసలే ఈఏడాది ఆరంభంలో ఖరీఫ్ సీజన్‌లో కూడా వర్షాలు కురవకపోవడం వలన వ్యవసాయంలో తీవ్ర సంక్షోభం తలెత్తింది. వర్షపాతం లోటు వలన రాష్ట్రంలో 347 మండలాలను కరవు మండలాలుగా గుర్తించి ప్రకటించారు. ఖరీఫ్ నుంచి అతికష్టంపై గట్టెక్కిన రైతాంగానికి రబీ సీజన్‌లో కూడా చుక్కెదురైంది.

**ఐదుజిల్లాల్లో యాభైశాతంలోపే పనులు**

రాష్ట్రంలో ఐదుజిల్లాల్లో యాభైశాతంలోపే సాగు పనులు అయ్యాయి. గుంటూరుజిల్లాలో 35శాతం మేరకే పనులు అయ్యాయి. ఇక్కడ 2.05లక్షల హెక్టార్లలో సాగు చేయాల్సిఉండగా ఇప్పటివరకు 72వేల హెక్టార్లలో నాట్లు వేశారు. ప్రధానంగా నాగార్జున సాగర్ డ్యామ్ కుడికాలువ నుంచి ఆశించినస్థాయిలో నీటిని విడుదల చేయకపోవడంతో సాగుపనులు ముందుకు

- మిగతా 3 లో

# నాసిరకం కానుక

**రాజధాని వార్తలు – అమరావతి:** నాసిరకం ‘చంద్రన్న కానుక’తో లబ్ధిదారులు ఉసూరుమంటున్నారు. నిరుపేదలు పండుగలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చంద్రన్న కానుకలను అందచేస్తున్న విషయం తెలిసిందే. ఏటా ముస్లిం సోదరులకు ‘రంజాన్ తోఫా’, క్రైస్తవులకు ‘క్రిస్మస్ కానుక’, హిందువులకు ‘సంక్రాంతి కానుక’ పేరుతో తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలకు పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్నారు. ఈ ఏడాది క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులకు పంపిణీ చేసిన చంద్రన్న కానుకలోని వస్తువులు పూర్తిగా నాసిరకంగా ఉన్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు. చంద్రన్న కానుకలో అరకిలో కందిపప్పు, పామాయిల్ అరలీటరు, శనగపప్పు అరకిలో, బెల్లం అరకిలో, గోధుమపిండి ఒక కిలో, నెయ్యి 100 మిల్లీలీటర్లు కలిపి మొత్తం ఆరు సరుకులున్నాయి. చౌకధరల దుకాణాల్లో ఇప్పటి వరకూ క్రిస్మస్ కానుకను పంపిణీ చేయగా, త్వరలో సంక్రాంతి కానుకను అందించేందుకు అధికారులు రంగాన్ని సిద్ధం చేశారు. అయితే శెనగపప్పు, కందిపప్పు నిల్వ వాసన వస్తున్నాయని, బెల్లంలో ఇసుక, మట్టి ఉన్నాయని, నూనె,

- బెల్లంలో ఇసుక, మట్టి
- నూనె, నెయ్యి జిడ్డు వాసన
- గతేడాది ఒక్కో కానుక వ్యయం రూ. 226లు
- ఈ ఏడాది వెచ్చించింది రూ. 207లు
- రూ. 43 కోట్లు ఆదా చేశామంటున్న పాలకులు
- ఏడాదిలో పెరిగిన లబ్దిదారుల సంఖ్య 19 లక్షలు



నెయ్యి జిడ్డు వాసన వస్తున్నాయని లబ్దిదారులు చెబుతున్నారు. మొత్తానికి నిరుపేదలకు ఉచితంగా పంపిణీ చేసిన సరుకులు వినియోగించడానికి వీలు లేకుండా ఉన్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సాధారణంగా ఏటా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం రివాజు. ఇటువంటి పరిస్థితుల్లో గతేడాది కంటే తక్కువ ధరలకు వస్తువులను కొనుగోలు చేయడమే నాణ్యతా లోపాలకు కారణంగా తెలుస్తోంది. రాష్ట్రంలో 2017-18 సంవత్సరంలో 1.27 కోట్ల మంది లబ్దిదారులుంటే, 2018-19 సంవత్సరంలో 1.46 కోట్లకు చేరుకుంది. లబ్దిదారుల పరంగా గత ఏడాది కంటే ఈ ఏడాది 19 లక్షల మంది అదనంగా పెరిగారు. వాస్తవానికి లబ్దిదారుల సంఖ్య పెరిగినందున కానుక వ్యయం కూడా పెరగాల్సి ఉంటుంది. అవినీతి, అక్రమాలు పెరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఏడాది మొత్తం టెండర్ల వ్యవహారం పారదర్శకంగా నిర్వహించి గత ఏడాది కంటే రూ. 43 కోట్లను ఆదా చేసినట్లు మంత్రులు, అధికారులు ప్రకటించారు. అయితే గత సంవత్సరం ప్రభుత్వం ఒక్కో లబ్దిదారునికి రూ. 226లు ఖర్చు చేయగా, ఈ సారి రూ. 207లు మాత్రమే వెచ్చించింది. తక్కువ ధరలకు టెండర్లను పొందిన వ్యాపారులు నాసి రకం సరుకులను అంటగట్టి చేతులు దులిపేసుకున్నారనే విమర్శలు లేకపోలేదు.

**ఐదేళ్లలో కానుక ఖర్చు రూ. 1,635 కోట్లు**

రాష్ట్రంలో 2014-2015 సంవత్సరం నుంచి 2018-2019 వరకూ ఐదేళ్లలో రూ. 1,635 కోట్లను క్రిస్మస్, సంక్రాంతికి చంద్రన్న కానుక కోసం ఖర్చు చేసినట్లు ఇటీవల విడుదల చేసిన శ్వేతపత్రంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు ‘రంజాన్ తోఫా’గా అందచేసిన ఈ పథకం కోసం ఐదేళ్లలో రూ. 136.71 కోట్లను వెచ్చించినట్లు చెప్పారు. కాగా 2017-18 సంవత్సరానికి గాను 1.27 కోట్ల లబ్దిదారులు ఉండగా క్రిస్మస్, సంక్రాంతి కానుక కోసం ప్రభుత్వం రూ. 363 కోట్లను ఖర్చు చేసింది. అలాగే 2018-19 సంవత్సరంలో 1.46 కోట్ల లబ్దిదారుల కోసం రూ. 320 కోట్లు వెచ్చించింది.

## మంగళగిరి టీడీపీలో వర్గ పోరు..

### చిరంజీవికి పోటీగా కాండ్రు కమల రంగ ప్రవేశం..



గంజి చిరంజీవి



కాండ్రు కమల



మురుగుడు హనుమంతరావు

**రాజధాని వార్తలు – మంగళగిరి:** రాజధానిలో అంతర్భాగంగా ఉన్న మంగళగిరి నియోజకవర్గం పై అధికార పార్టీ ఈసారి మరింత పట్టుదలగా ఉంది. గత ఎన్నికల్లో కేవలం 12 ఓట్ల తేడాతో ఓటమి పాలు కావడం ఇక్కడి తెలుగుదేశం వర్గాలకు మింగుడు పడడం లేదు. బయట ప్రాంతం నుంచి వచ్చిన వైసీపీ అభ్యర్థి ఆర్ కె విజయం సాధించడం ఇక్కడ బీసీ వర్గాలకు నైతికంగా కూడా దెబ్బ తగిలింది. ఈసారి అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని ఇక్కడి చేనేత వర్గాలు భావిస్తున్నాయి. మళ్ళీ ఆర్కేనే వైసీపీ తరఫున రంగంలో ఉన్న పరిస్థితుల్లో చేనేత ఐక్యతను చాటి చెప్పాలి అన్న పట్టుదల కనపడుతోంది. దీన్ని అర్థం చేసుకున్న తెలుగుదేశం అధిష్టానం ఇక్కడ చేనేత వర్గానికి టిక్కెట్ ఇవ్వాలని నిర్ణయించింది. అయితే అభ్యర్థి గత ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రస్తుత నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గంజి చిరంజీవేనా ఇంకొకరా అన్నది తేలాల్సి వుంది. మున్సిపల్ చైర్మన్గా కూడా ఉన్న చిరంజీవి ఈసారి తనకు తెలుగుదేశం

- మిగతా 2 లో

# కోడి పందేలకు రెఢీ...!



**రాజధాని వార్తలు నెట్‌వర్క్ :** సంక్రాంతి పండుగలో కోడి పందేల నిర్వహణకు ఇప్పటికే ఏర్పాట్లు మొదలయ్యాయి. కోళ్లను సిద్ధం చేయడం, బరులు తయారుచేయడంలో పలువురు ఫుల్ బిజీగా ఉన్నారు. పల్నాడులో కోడిపందేలు ప్రారంభమయినట్లు చెబుతుంటారు. మూడు దశాబ్దాలుగా గోదావరి జిల్లాల్లో ఈ పందేల తీవ్రత పెరుగుతోంది. మూడు రోజులపాటు అనేక ప్రాంతాల్లో కోడిపందాల జోరు కొనసాగుతుంది. తమిళనాడులో జరిగే జల్లికట్టు మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కోడిపందేలకు చాలా ఖ్యాతి ఉంది. కొన్నేళ్ల క్రితం కోనసీమ ప్రాంతంలో, ఉభయగోదావరి జిల్లాల పరిధిలో మాత్రమే కోడిపందేల సందడి కనిపించేది. కానీ ఇప్పుడు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఈ పందేలు జరుగుతున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతాన్ని కోడిపందేల బెట్టింగ్ హబ్‌గా వర్ణిస్తారు. భీమవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో సాగే కోడిపందేలు వందల కోట్ల రూపాయల్లో జరుగుతాయి. ఏటా సంక్రాంతి సమయంలో ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే కోడిపందేల్లో చేతులు మారే సొమ్ము రూ.150 కోట్లు దాటుతుందని, ఉభయ గోదావరి జిల్లాల్లో కలిపి సుమారు రూ. 250 కోట్ల రూపాయల మొత్తంలో పందేలు సాగుతాయన్నది బెట్టింగురాయుళ్ల అంచనా. కోడిపందేలలో పాల్గొనడం కోసమే దూర ప్రాంతాల నుంచి కూడా సంక్రాంతి పండుగనాడు గ్రామాలకు తరలివస్తుంటారు.

ఈ కోడిపందేల నిర్వహణలో అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. పందేలు నిర్వహించే ప్రాంతాన్ని బరి అంటారు. ఈ బరులు గోదావరి జిల్లాల్లోనే సుమారుగా 400 వరకూ ఏర్పాటవుతాయి. వీఐపీలు పాల్గొనే బరులకు ప్రత్యేక క్రేజ్ ఉంటుంది. మీడియా సందడి అక్కడ కనిపిస్తుంది. కోట్ల రూపాయలు చేతులు మారేది అక్కడే. అందుకు తగ్గట్లుగానే ఫ్లడ్ లైట్లు, వీఐపీ గ్యాలరీలు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు ఉంటాయి. ఇక మధ్యతరగతి ప్రజలు పాల్గొనేందుకు కూడా బరులు ఉంటాయి. సామాన్యులు నిర్వహించుకునే చిన్నాచితక బరులు కూడా ఉంటాయి. పోలీసులు.. ప్రతి ఏటా ఇలాంటి సాధారణ బరుల మీద దాడులు చేసి చేతులు దులుపుకుంటారని తూర్పుగోదావరి ప్రజలు చెప్పుకుంటున్నారు.

**‘కోడిపుంజులకు ప్రత్యేక ఆహారం, వ్యాయామం’**

పందేలలో పాల్గొనడానికి కోళ్లను సిద్ధం చేసే ప్రక్రియ చాలా

- మిగతా 2 లో

## రహదారుల రక్త దాహం ఇంకెన్నాళ్లు?



**రాజధాని వార్తలు – అమరావతి:** ప్రతి రోజూ వార్తా చానెళ్లను మరియు దినపత్రికలను చూస్తుంటే విలువైన జీవితాలు రహదారులపై అంతం కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు ఎన్నెన్నో మరణాలు రోడ్డు ప్రమాదాల రూపంలో మన జీవితాలను బలి తీసుకుంటున్నాయి. ఒళ్ళు జలదరించే ఆ కథనాలను చదువుతుంటే హృదయాలు భారం కాని వారు ఎవరూ ఉండరు. ముక్కుపచ్చలారని చిన్నారులు మొదలు అద్భుతమైన భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, కొత్త పెళ్ళి కూతురులు, నిండు గర్భిణీలు కుటుంబాల కు ఏకైక దిక్కుగా ఉండే నడివయస్కులు ఇలా అన్ని వయసుల వాళ్లు ఇంకా సమాజానికి ఉపయోగపడే వివిధ వృత్తులలో ప్రసిద్ధులు అకాల మరణాలకు గురవుతూ తీవ్ర విషాదాన్ని కలిగిస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదాల తీవ్రతను అధికారులు పాలకవర్గాలు మరియు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు గమనంలోకి తీసుకోవాల్సి ఉంది. ఒక విధంగా యాక్సిడెంటల్ ఎమర్జెన్సీని ప్రకటించాల్సి ఉంది. ఈ ప్రమాదాలకు కారణాలు కనుగొని పరిష్కారాలను చూపించకపోతే ప్రతి రోజు ఏదో ఒక కుటుంబం దిక్కులేని దిగా మారిపోగలదు. మరిముఖ్యంగా

- మిగతా 3 లో

## కేంద్రమంత్రిని కలిసిన ఎస్ఆర్ఎం నారాయణరావు

**రాజధాని వార్తలు, అమరావతి :** కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్‌ను ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. నారాయణరావు కలిశారు. పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో జరుగుతున్న 106వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి హర్షవర్ధన్‌ను కలిసిన ప్రోవీసీ నారాయణరావు అమరావతి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ వాతావరణ కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి హాజరై, యూనివర్సిటీని కూడా సందర్శించాలని ప్రోవీసీ కోరారు. అందుకు కేంద్రుకుమంత్రి హర్షవర్ధన్ సూత్రప్రాయంగా అంగీకారాన్ని వ్యక్తం చేసినట్లు నారాయణరావు ప్రకటనలో తెలిపారు.

SRM UNIVERSITY — AP, Amaravati



## అమరావతి ప్రజా యాత్ర.. సీఆర్‌డీఏ గారడీ

### పోలవరం సందర్శన తరహాలో హడావుడి

**రాజధాని వార్తలు – అమరావతి:** రాయలసీమ కరవుకోరల్లో చిక్కుకున్న మండలాలకు పైసా విధిలించలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులు మురికికూపాలుగా మారుతున్నా పట్టించుకోవడంలేదు. ఉద్యోగులకు వేతనాల పెంపు సహా ఆయా ఆర్థిక సంబంధ విషయాల్లో బీదతనాన్ని ప్రదర్శించే చంద్రబాబు ప్రభుత్వం దుబారా ఖర్చుల్లో ఏమాత్రం వెనుకాడడంలేదు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో ప్రభుత్వ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రచారం చేసుకోవడంలో టీడీపీ అందెవేసిన చేయిగా చెప్పవచ్చు. రాజధాని శంకుస్థాపన మొదలుకుని పోలవరం నిర్మాణంలో వివిధ దశల్లో చేపట్టే పనులు, నవనిర్మాణ దీక్షలు.. ఇలా అన్ని కార్యక్రమాలను ప్రచార వేదికలుగా వాడుకుంటోందని ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టినా ప్రయోజనం ఉండటం లేదు. అధికారాన్ని చేజిక్కించుకోవడమే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగిపోతోంది. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం చారిత్రాత్మకమని, ప్రపంచంలో ఇంకెక్కడా జరగడంలేదనే భావాన్ని ప్రజల్లో కల్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని సైతం వినియోగించుకుంటోంది. పోలవరం తరహాలోనే రాజధాని అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా ప్రజలకు చూపించాలని నిర్ణయించడాన్ని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) తన భుజాలపై వేసుకుంది. రాష్ట్ర నలు మూలల నుంచి ప్రజలను ఆర్టీసీ బస్సుల్లో అమరావతిని సందర్శించేందుకు ‘అమరావతి ప్రజాయాత్ర’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఒక రోజు సమయం పట్టే ఈ యాత్రలో

- మిగతా 2 లో

# భారతీయ చిత్రాల ఆత్మ మృణాల్‌సేన్

**ప్రేమ, హింస, విధ్వంసాలతో సినిమాలు తీసి యౌవ్వన ప్రాయంలోకి అడుగిడుతున్న యువత బలహీనతలను సొమ్ము చేసుకునే దర్శకులు దేశవ్యాప్తంగా వర్థిల్లుతున్నవేళ, విలువల కోసం, సమకాలీన సమస్యలపై దృష్టిపెట్టి అంతర్జాతీయంగా భారతీయ సినిమాకు గుర్తింపు తెచ్చిన దర్శకుడు మృణాల్‌సేన్.**

మృణాళ్‌సేన్ సమకాలీకులైన సత్యజిత్ రే, రిత్విక్ ఘటక్ లతో కలిపి భారతీయ సినిమాకు ప్రపంచ వేదికపై గొప్ప ప్రతినిధిగా పేరొందారు. సినిమా ద్వారా సామాజిక వాస్తవాన్ని వ్యాఖ్యానించడం, కళాత్మకంగా ప్రతిబింబించడం వంటివాటికి ఆయన పేరొందారు. మృణాళ్ సేన్ అంతర్జాతీయ, జాతీయ వేదికలపై పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు, గౌరవాలు పొందారు.

మృణాళ్ సేన్ 14 మే 1923న అవిభాజ్య భారతదేశంలో (ప్రస్తుతం బంగ్లాదేశ్ లో) ఫరీద్ పూర్ లో హిందూ కుటుంబంలో జన్మించారు. ఫరీద్ పూర్లో హైస్కూల్ విద్య పూర్తిచేసుకుని, కళాశాల విద్యార్థిగా కలకత్తా వెళ్ళారు. సుప్రసిద్ధ స్కాటిష్ చర్చ్ కళాశాలలో భౌతిక శాస్త్రం చదువుకున్నారు. కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్నారు. విద్యార్థి దశ నుంచి సినీరంగంపై ఆసక్తి, అభినివేశం ఉన్నా ఆర్థిక స్థితిగతుల కారణంగా మెడికల్ రిప్రజంటేటివ్‌గా ఉద్యోగం స్వీకరించాల్సి వచ్చినా, కొన్నాళ్ళకే తిరిగివచ్చి కలకత్తాలోని ఓ సినిమా స్టుడియోలో ఆడియో టెక్నీషియన్‌గా ఉద్యోగం స్వీకరించారు.

**సినీరంగం**





దర్శకుడిగా తొలి చిత్రం 'రాత్ భోరే'ని 1955లో రూపొందించారు, తర్వాతికాలంలో అత్యున్నత నటునిగా పేరుపొందిన ఉత్తమ్ కుమార్ ఇందులో నటించారు. సినిమా అంతగా విజయవంతం కాలేదు. రెండవ సినిమా 'నీల్ ఆకాశేర్' నీచేతో బెంగాల్ సినీ పరిశ్రమలో చెప్పుకోదగ్గ గుర్తింపు సంపాదించుకున్నారు. మూడవ చిత్రం 'బైషే శ్రావణ్తో 'అంతర్జాతీయం గుర్తింపు పొందడం ప్రారంభమైంది. మరో ఐదు సినిమాలు తీశాకా 1969లో తీసిన 'భువన్ షోమ్ 'చిత్రం విజయం అతని సినీ జీవితాన్ని మలుపుతిప్పింది. ఆ సినిమా ప్రతిష్టాత్మక జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఉత్తమ సినిమాగా అవార్డు పొందింది. భారతీయ సమాంతర సినిమాలకు కూడా ఈ సినిమా ముఖ్యమైన మైలురాయి. 'భువన్ షోమ్' ద్వారా తొలిసారి జాతీయ పురస్కారాల్లో ఉత్తమ దర్శకునిగా అవార్డు అందుకున్నారు.

మృణాళ్ సేన్ దర్శకత్వం వహించిన చిత్రాలు ప్రధానంగా బలమైన రాజకీయ దృక్పథాన్ని వెల్లడిస్తూంటాయి. ఆయన కెరీర్ తొలినాళ్ళలో బెంగాల్లో బలమైన రాజకీయ ఉద్యమాలు, అనిశ్చితి నెలకొంది. బెంగాల్లో ప్రారంభమైన నక్సల్బరీ ఉద్యమం దేశాన్ని కుదిపేసింది. ఈ నేపథ్యంలో ఆయన తొలినాళ్ళ సినిమాల్లో వామపక్ష రాజకీయం, అనిశ్చితి ప్రతిబింబించాయి. రాజకీయ దశ మారాకా మృణాళ్ సేన్ తీసిన సినిమాలు మధ్యతరగతిని మనస్తత్వం వెల్లడిస్తాయి.

మృణాళ్ సేన్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలు గౌరవాలు పొందారు. 1982లో బెర్లిన్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో జ్యూరీ సభ్యునిగా వ్యవహరించారు. 1983, 1997ల్లో మాస్కో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు జ్యూరీ సభ్యునిగా వ్యవహరించారు. జాతీయ చలన చిత్ర పురస్కారాలు పలుమార్లు పొందారు, అంతర్జాతీయ స్థాయిలో బెర్లిన్, కేన్స్, వెనిస్, మాస్కో, మాంట్రియల్, చికాగో, కైరో వంటి అనేక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రతిష్టాత్మక పురస్కారాలు పొందారు.

**అంతర్జాతీయ స్థాయి**

1975లో జరిగితన మాస్కో అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో కోరస్ 1979లో 'పరశు రామ్' సినిమాలకు కాంస్య పతకం,కార్లోవై వేరీ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో 1977లో ఆయన రూపొందించిన 'ఒక ఊరి కథ' (తెలుగు) ప్రత్యేక జ్యూరీ బహుమతి గెలుచుకుంది.బెర్లిన్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో 1979లో పరశు రామ్,1981 అక్లేర్ సంధానే గ్రాండ్ జ్యూరీ బహుమతి అందుకోగా, కేన్స్ చలనచిత్రోత్సవానికి 1983లో 'ఖరీజ్ 'చిత్రానికి జ్యూరీ బహుమతి, వల్లడోలిడ్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో గోల్డ్ స్పైక్ 1993లో ' అంతరీన్'అంతర్జాతీయ స్థాయి ప్రత్యేక బహుమతులు వరించాయి. చికాగో అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో 'గోల్డ్ హ్యూగో' 1984 'ఖాంధార్' వెనిస్ చలనచిత్రోత్సవం – ఓసీఐసి అవార్డ్ – మర్యాదపూర్వక ప్రశంస,1989 'ఏక్ దిన్ అచానక్' కైరో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం 2002కు 'సిల్వర్ పిరమిడ్' అమర్ భుభన్‌కు కు ఉత్తమ దర్శకుడు అవార్డు వరించింది.

1961లో –ఉత్తమ బెంగాలీ చిత్రంగా పునశ్చ1965: ఆకాశ్ కుసుమ్‌లు కూడా ఉన్నాయి. మృణాల్‌సేన్ ప్రతి సినిమా ఒక ఖళాఖండమే.. 2018 డిసెంబరు 30న మన మధ్యనుంచి నిష్క్రమించినా ఆయన కీర్తి అజరామరం.

– బోస్

## రాజధాని వార్తలు కలం

### కోర్టు ధిక్కరణకు కఠిన శిక్షలుండాలి

రాజ్యాంగాన్ని అమలు చేసి ప్రజాజీవనాన్ని శాంతియుతంగా, సౌలభ్యంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అయితే ప్రతిపక్ష పార్టీలు ప్రజలను రెచ్చగొట్టి కోర్టు ధిక్కరణకు పాల్పడి,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుంటే కోర్టులు కఠిన శిక్షలు విధించాల్సిందే. లేకుంటే న్యాయస్థానాలపై ప్రజలు విశ్వాసం కోల్పోతారు. రాజకీయవేత్తలపై రాజ్యాంగ, కోర్టు ధిక్కరణ కేసులు ఇబ్బడిముబ్బడిగా దాఖలు కావడంతో న్యాయస్థానాలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. ప్రజా క్షేమం కోసం పనిచేయాల్సిన రాజకీయపార్టీలు ప్రజల్లో ఛాందసభావాలను రేపి, అల్లర్లు,హింస ప్రేరేపించి అధికారం చేజిక్కించుకోవడానికి ప్రయత్నించడంతో దేశం అభద్రతాభావానికి గురవుతోంది. అధికారం ఉంటే చాలు ఏదైనా చేయొచ్చనే విషసంస్కృతికి గట్టిగుణపాఠం చెప్పాలంటే ఖచ్చితంగా చట్టాలు తమ పొడవైన చేతులను చాపాల్సిందే..

ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే .. శబరిమలలో అన్ని వయస్సుల మహిళలకు ప్రవేశం కల్పించాలన్న సుప్రీంకోర్టు తీర్పును కేరళలోని అధికార సీపీఐ(ఎం) పార్టీ అమలు చేస్తుండగా, ఆరాష్ట్ర ప్రతిపక్షపార్టీలైన కాంగ్రెస్‌తో సహా, బీజేపీ, దాని అనుబంధ సంస్థలు అడ్డుకోవడమేకాకుండా, హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నాయి. ఈ ఘటనలను దేశ ప్రజలు గమనిస్తున్నారు. సంఘ్‌పరివార్ శక్తులు ప్రకటించిన ఈ యుద్ధం కేవలం రాష్ట్ర ప్రజా జీవితంపైన మాత్రమే కాదని, ప్రజలు, వారి ప్రజాస్వామ్య హక్కులపై కూడా అని గుర్తించాలి. కొజికోడ్ జిల్లా, కోయిలండికి చెందిన సీపీఐ(ఎంఎల్) కార్యకర్త, కళాశాల అధ్యాపకురాలు బిందు(42), మల్లప్పురంలోని అంగడిపురానికి చెందిన పౌర సరఫరాల విభాగం ఉద్యోగిని కనకదుర్గ(44)లు ఈ ఏడాది మొదటి రోజు తెల్లవారుజామున 3.38 గంటలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశించి అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్నారు. వామపక్షాల మద్దతుతో ఆలయంలోకి ఇద్దరి మహిళలు ప్రవేశించడంపై ఎన్ఐఏ దర్యాప్తు జరిపించాలని హిందూత్వ గ్రూపులకు చెందిన శబరిమల కర్మ సమితి, బీజేపీ నిర్ణయించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి ? ప్రభుత్వం స్వయం నిర్ణయంతో మహిళలను ఆలయప్రవేశానికి అనుమతించలేదన్నది సత్యం. కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్ర చేపడతామని, 100 జిల్లాల్లో ఇది కొనసాగుతుందని, జనవరి 18న సచివాలయంలో ప్రదర్శన నిర్వహిస్తామని కర్మ సమితి నాయకుడు కుమార్ ప్రకటించడం శాంతి భద్రతలను క్షీణింపచేయడానికే అని చెప్పనక్కర్లేదు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో ఎంత కుయుక్తులతో ప్రవర్తిస్తోందో ఈ నిర్ణయాలు తెలుపుతాయి. వాస్తవానికి బీజేపీ సీనియర్ నాయకుడు సుబ్రమణ్యస్వామి, ఆరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రన్ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించినవారే.. ఆరెస్సెస్ కూడా తమ పంథాను మార్చుకుంటున్నామని తెలిపింది.

మహారాష్ట్రలోని శనిసింగాపూర్‌లో మహిళలు ప్రవేశంపై నిషేధం రాజ్యాంగ విరుద్ధమని బొంబాయి హైకోర్టు వెలువరించిన తీర్పును అక్కడి బీజేపీ–శివసేనల ప్రభుత్వం శిరసావహించి అమలు చేశాయి. అది ఆ ప్రభుత్వం బాధ్యతకూడా.. కేరళకు వచ్చేసరికి అవే పార్టీలు ఎందుకు హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు ? వీటి వెనుక ఎవరున్నారు ? జాగ్రత్తగా పరిశీలిస్తే రాష్ట్రంలో అస్తిరత సృష్టించడమే ఆయా పార్టీల ఉద్దేశంగా కనిపిస్తోంది. సుప్రీం తీర్పును సమీక్షించాలని తంత్రి (ప్రధాన పూజారి),అయ్యప్పస్వామి ట్రస్టు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఈనెల 22న విచారణకు స్వీకరిస్తామని వెలువరించినా బీజేపీ అనుబంధ పార్టీలు దూకుడుగా తగ్గించుకోక పోవడం ఆయాపార్టీల ఉనికినే దెబ్బతీసే అవకాశం ఉంది. హింసాత్మక చర్యల ద్వారా పంచాయతీ ఎన్నికల్లో కూడా బీజేపీ ఘోరంగా దెబ్బతింది. ప్రభుత్వానికి మతోన్మాదులకు మధ్య జరుగుతున్న ఈ ఘర్షలకు ఇప్పటికే భక్తుల సంఖ్య తగ్గింది. రానున్నకాలంలో అది మరింత తగ్గవచ్చు. దేవుడు.. ఆత్యాధ్మిక సంఘాలు ప్రజల్లో సుఖశాంతులు వెల్లివిరిసే నిర్ణయాలు అమలు చేయాలికాని, ప్రజలకు (భక్తులకు) దేవుడే సమస్యగా మారడం ఏమాత్రం రుచించబోదని మతోన్మాదులు గుర్తించాలి.

## అమరావతి ప్రజా యాత్ర..

(మొదటిపేజీ తరువాయి)

వివిధ జిల్లాల నుంచి సమీకరించిన విద్యార్థులు, యువకులు, రైతులు ఇలా.. వివిధ వర్గాలకు చెందన వారిని బస్సుల్లో అమరావతికి తరలిస్తోంది. భవన నిర్మాణ పనులను చూపించి, వివరించేందుకు ప్రత్యేకంగా అధికారులను కూడా నియమించింది. వీరు గైడ్ అవతారమెత్తి సందర్శకులను వివిధ ప్రాంతాల్లో తిప్పుతున్నారు. ప్రయాణ ఖర్చులతోపాటు అల్పాహారం, భోజన సదుపాయాలను సీఆర్‌డీఏనే భరిస్తోంది. ఒక్కొక్కరికి సుమారు రూ. 1000ల నుంచి రూ. 1500 వరకూ వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. రోజుకు దాదాపు 500 మంది వరకూ రాజధాని ప్రాంతాన్ని సందర్శించారు. ఫిబ్రవరి నెల వరకూ ఈ ప్రణాళికను రూపొందించిన సీఆర్‌డీఏ అధికారులు ప్రజాయాత్రలో బిజీబిజీగా ఉన్నారు.

**పోలవరం బకాయిలే రూ. 50 కోట్లు?**

పోలవరం సందర్శనార్థం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులకు ప్రభుత్వం రూ. 50 కోట్ల వరకూ బకాయి ఉంది. పోలవరం సందర్శనకు వచ్చే వారికి భోజనం, రవాణా, ఇతర సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర జలవనరులశాఖ రూ. 22.5 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేసింది. ఒక్కో జిల్లాకు రూ. 1.73 కోట్ల చొప్పున కేటాయించాలని నిర్ణయించింది. ఈ మొత్తాన్ని విడుదల చేస్తూ 2018 ఏప్రిల్‌లో జీవో ఆర్టీ నెంబరు 311 ద్వారా ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ మూడు నెలల పాటు సందర్శకులకు ఈ మొత్తాన్ని అధికారులు ఖర్చు చేశారు. అయితే ఆ తర్వాత కూడా పోలవరం సందర్శన కొనసాగింది. ఒక్క కృష్ణాజిల్లాలోనే ఇప్పటి వరకూ 3,300 బస్సుల్లో 1.32



లక్షల మందిని తరలించడం ద్వారా రూ. 10.70 కోట్ల వరకూ వ్యయం అయినట్లు చెబుతున్నారు. అయితే ఇంత వరకూ రూ. 4.93 కోట్లు మాత్రమే ఆర్టీసికి చెల్లించినట్లు సమాచారం. ఈవిధంగా రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి రూ. 50 కోట్ల మేర ప్రభుత్వం చెల్లింపులు జరగాల్సి ఉన్నట్లు తెలిసింది. 'అమరావతి ప్రజాయాత్ర' పేరిట ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని దుయ్యబడుతున్నారు. వివిధ ప్రాంతాల్లోని భవనాల పునాదులు చూపించి చివరకు ఉద్దండరాయునిపాలెంలో ఉన్న రాజధాని అమరావతి నమూనా వద్దకు తీసుకెళ్లి మొత్తం నిర్మాణాలు పూర్తయితే రాజధాని ఇలా ఉంటుంది అంటూ అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారని ఎద్దేవా చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకూ పోలవరం సందర్శన కోసం ఎంత ఖర్చుచేసిందో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు.

## అమరావతిలో హైకోర్టు తొలి తీర్పు

- ఏపీబీసీఎల్ ఎంఎఫ్ఎల్ హమాలీల సంఘం అప్పీల్ కొట్టివేత
- సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు నిరాకరణ



**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధాని అమరావతికి తరలివచ్చిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తన తొలి తీర్పును వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ బేవరేజీ కార్పొరేషన్ (ఏపీబీసీఎల్) మద్యం గోడౌన్లలో 40 శాతం మంది హమాలీలను కొత్త గోడౌన్లలో పనిచేసేందుకు అనుమతించాలంటూ హమాలీల సంఘం దాఖలు చేసిన అప్పీల్‌ను హైకోర్టు కొట్టివేసింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది. ఉమ్మడి హైకోర్టు విభజన అనంతరం ఏపీ హైకోర్టు అమరావతి నుంచి కార్యకలాపాలు మొదలు పెట్టిన తరువాత వెలువడిన తొలి తీర్పు ఇదే కావడం గమనార్హం.

**ఇదీ నేపథ్యం**

విజయవాడ, గొల్లపూడిలో ఏపీబీసీఎల్ మద్యం గోడౌన్ నిర్వహించేది. ఇందులో పలువురు హమాలీలు పనిచేసేవారు. అనంతరం నిడమానూరులో కొత్త మద్యం గోడౌన్‌ను ఏపీబీసీఎల్ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో గొల్లపూడి గోడౌన్‌లో పనిచేస్తున్న హమాలీల్లో 40 శాతం మందిని నిడమానూరు గోడౌన్‌లో పనిచేసేందుకు అనుమతించాలని కోరుతూ ఏపీబీసీఎల్ ఐఎంఎఫ్ఎల్ హమాలీల సంఘం ఏపీబీసీఎల్‌కు వినతిపత్రం సమర్పించింది. అధికారులు ఈ అభ్యర్థనను తోసిపుచ్చడాన్ని సవాల్ చేస్తూ యూనియన్ అధ్యక్షుడు ఎ.సతీష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గతంలో ఈ పిటిషన్‌పై ఉమ్మడి హైకోర్టులో విచారణ జరిపిన సింగిల్ జడ్జి జస్టిస్ చల్లా కోదండరామ్ పిటిషనర్ అభ్యర్థనను తోసిపుచ్చారు. దీనిపై సతీష్ దాఖలు చేసిన అప్పీల్ తాజాగా ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కొత్త గోడౌన్‌లో 40 శాతం మంది హమాలీలు పనిచేసేందుకు అనుమతిస్తూ గతంలో సర్కులర్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది సురేశ్‌కుమార్ తెలిపారు. అయితే ఈ సర్కులర్‌ను కేవలం మానవతా దృక్పథంతోనే ఇచ్చామని ఏపీబీసీఎల్ తరఫు న్యాయవాది నివేదించారు. స్థానిక, స్థానికేతర హమాలీల మధ్య వివాదం చెలరేగి శాంతిభద్రతల సమస్యకు దారి తీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం యూనియన్ తరపున సతీష్ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

## పసలేని ప్రసంగం ... జనంలో అసహనం

- వెలవెలబోయిన జన్మభూమి గ్రామసభ
- ఆరంభంలోనే కుర్చీలు ఖాళీ
- నిలువరించేందుకు అధికారుల నానా హైరానా

**రాజధాని వార్తలు, కాకినాడ :** సీఎం చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం పేలవంగా ముగిసింది. కాకినాడ జేఎన్టీయూ మైదానంలో శుక్రవారం జరిగిన జన్మభూమి సభలో బాబు చెప్పిందే చెప్పి విసుగు తెప్పించడంతో ప్రసంగం అవుతుండగానే జనం జారిపోవడం ప్రారంభించారు. మరోవైపు అంతా తానై వ్యవహరించి వేదికపై మరొకరికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. స్థానిక కార్పొరేటర్‌కు, మేయర్‌కు, ఎమ్మెల్యేకు, మంత్రులకు ఏ ఒక్కరికీ ప్రాధాన్యత కల్పించలేదు. చంద్రబాబే సుదీర్ఘంగా ప్రసంగం చేయడంతో వచ్చిన జనం లేవడం ప్రారంభించారు. కుర్చీలన్నీ ఖాళీ



అయిపోవడంతో సభా ప్రాంగణం వెలవెలబోయింది. వెళ్లిపోతున్న జనాన్ని ఆపేందుకు గేట్లు మూసి, నిలువరించేందుకు యత్నించినా ఫలించలేదు.

## మంగళగిరి టీడీపీలో వర్గ పోరు..

(మొదటిపేజీ తరువాయి)

టికెట్ లభించడం చాలా తేలిక అనే భావంతో ఉన్నారు. అయితే చంద్రబాబు ఆలోచనలు ఎలా ఉన్నాయ్యో ఎవరికీ తెలియదు. ఇక్కడ తెలుగుదేశం పార్టీలో ఉన్న గ్రూపులు చిరంజీవికి వ్యతిరేకంగా పనిచేస్తూ ఆయనకు టిక్కెట్ రాకూడదన్న పట్టుదలతో ఉన్నారు. ఒకవైపు వీరందర్నీ బ్యాలెన్స్ చేసుకుంటూ చిరంజీవి సాగిపోతున్నారు. ఇంతలో ఊహించని పరిణామం చిరంజీవికి ఎదురైంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే , మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాండ్రు కమల తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి మురుగుడు హనుమంతరావు కాంగ్రెస్ నుండి రెండేళ్ల క్రితమే టిడిపిలోకి జంప్ అయ్యారు. ఆయన కూడా చిరంజీవి కి పోటీగా ఉన్నాడు. తాజా విశేషం ఏమంటే తన వియ్యపురాలు అయిన కాండ్రు కమలతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలవడం జరిగింది. వీరిద్దరూ కలసి తమలో ఎవరికి ఇచ్చినా పర్వాలేదని స్పష్టం చేసినట్లుగా సమాచారం ఉంది. చిరంజీవి వ్యతిరేక వర్గం అండ వీరికి ఉంది. ఈ పరిణామాలు చిరంజీవికి ఇబ్బందిగా మారాయి. చేనేత వర్గంలోనే గ్రూపులో ఉండడం దీనికి కారణం. ఒకప్పుడు చిరంజీవి , మురుగుడు హనుమంతరావు కాండ్రు కమల అంతా కాంగ్రెస్ పార్టీ నేతలే .తెలుగుదేశం పార్టీలో ఉన్న ఈ చేనేత వర్గపోరు ఎటువంటి పరిణామాలు వైపు పయనిస్తుందో అర్థంకాని పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది. ఇక ఇక్కడి తెలుగుదేశం పార్టీలో ఉన్న ఓసీ వర్గాలు ఈసారి ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేయడం లేదు. ఇక్కడి చేనేత వర్గపోరు ను ఆసక్తిగా తిలకిస్తూ తెర వెనుక ఒక వర్గానికి కొమ్ము కాస్తూ రాజకీయాన్ని నడుపుతున్నారు. పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చినట్లు చంద్రబాబు నాయుడు ఇక్కడి చేనేత వర్గాలకు కాకుండా బయట నుండి మరో బీసీ అభ్యర్థిని తీసుకువచ్చినా ఆశ్చర్యంలేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్న వైసిపి కూడా ఇక్కడ ఆర్కే స్థానంలో చేనేత అభ్యర్థిని పెడితే ఎలా ఉంటుందనే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం అందుతోంది. మొత్తానికి ఈసారి మంగళగిరి నియోజకవర్గ రాజకీయం రసవత్తరంగా మారనుంది.

## కోడి పందేలకు రెడీ...!



(మొదటిపేజీ తరువాయి)

మందికి ఉపాధి మార్గంకూడా. కోళ్లను చిన్నప్పుడే పరిశీలించి, ఎంపిక చేసిన వాటిని ప్రత్యేకంగా సిద్ధం చేస్తారు. ఇక జనవరిలో జరిగే పందేల కోసం సెప్టెంబర్ నుంచే సన్నాహాలు ప్రారంభం అవుతాయి.కోడిపుంజులకు నాణ్యమైన ఆహారం అందిస్తారు. అందులో జీడిపప్పు, బాదం, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ ఉంటాయి. రోజూ కోడిగుడ్డు కూడా ఇస్తారు. కొన్నిటికి బోన్‌లెస్ చికెన్ కూడా ఆహారంగా ఇస్తారు. పౌష్టికాహారంతో పాటుగా రోజూ ఎక్సర్‌సైజులు చేయిస్తారు. స్విమ్మింగ్, రన్నింగ్ చేసేందుకు ఏర్పాట్లుంటాయి. ఇలాంటి పందేలకు పుంజులను సిద్ధం చేయడానికి కొందరు నిపుణులు కూడా తయారయ్యారు.ఇలాంటి వారు గోదావరి జిల్లాల్లో ప్రతీ మండలంలోనూ ఒకరిద్దరు కనిపిస్తుంటారు. కొన్ని రకాల కోడిపుంజులను బీహార్ వంటి ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుని, వాటిని పందేలకు సన్నద్ధం చేస్తుండటం విశేషం.కోడిపుంజుల్లో కూడా పలు రకాలున్నాయి. కనీసంగా 25 రకాల కోడిపుంజులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో సాగే పందేల్లో పాల్గొంటున్నాయి. అందులో ప్రధానంగా కాకి, నెమలి, సవళ, రసంగి, డేగ వంటి రకాలు ప్రధానంగా పోటీలో కనిపిస్తుంటాయి. రంగులను బట్టి కోళ్ల రకాలుగా విభజించారు. అంతేకాకుండా ఏ రకం కోడి ఏ కోడితో, ఏ సమయంలో పందేలకు దిగితే ఫలితాలొస్తాయన్నది కూడా శాస్త్రబద్ధమేనని స్థానికులు చెబుతుంటారు.

**పందెంలో నక్షత్రాల ఆధారంగా కోళ్ల ఎంపిక**

కుక్కుటశాస్త్రం (కోడిశాస్త్రం) తమ తాతల కాలం నుంచి కూడా ఉందని ఆత్రేయపురం వాసులు చెబుతున్నారు.పల్నాడులో నాగమ్మ, బ్రహ్మదేవుడు వంటి వారి కాలం నుంచి సంప్రదాయంగా కోడిపందేలు సాగుతున్నాయంటున్నారు. కోడిపందాలు రెండు రకాలుగా నిర్వహిస్తారు. డిక్కీ పందేల్లో కోళ్లకు కత్తులు కట్టరు.ఇక కోడికి కత్తులు కట్టి బరిలో దింపే పందేల వల్ల ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తవని, అలాంటప్పుడు అనుమతులు లేవంటూ అడ్డుకోవడం ఏమిటని కొందరు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేకంగా తయారు చేసిన కత్తిని కోడి కాళ్లకు కట్టడంపై గెలుపు ఓటములు ఆధారపడి ఉంటాయి. అందుకే కోడికత్తి కట్టే వాళ్లకు ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. కోళ్లకు కత్తులు కట్టేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. లేకుంటే చేతులు, కాళ్ల నరాలు కూడా చాలామందికి తెగిపోతాయని పందెంరాయుళ్లు చెబుతున్నారు.

**యువతలో పందెంమైకం**

యువతను పక్కదారి పట్టించే సంస్క ృతిలో భాగంగానే కోడిపందేలను ప్రోత్సహిస్తున్నారని సామాజికవేత్తలు ఆక్రోశిస్తున్నారు. చెడుగుడు, వాలీబాల్ వంటి వివిధ రకాల శారీరక , మానసిక ఉల్లాసానికి తోడ్పడే క్రీడలను ప్రోత్సహించకుండా కోడిపందేలకు ప్రాధాన్యతనివ్వడం తగదంటున్నారు.దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారు. మూగజీవాలను హింసిస్తూ, ఆనందించడాన్ని కూడా పక్షిప్రేమికులు తప్పుబడుతున్నారు.కోడిపందేల్లో గుండాట, ఇతర జూదాలు, మద్యం అమ్మకాలు పెద్దస్థాయిలో సాగుతుంటాయి.

**ఎన్నికల ఏడాది ఆటంకాలుండవ్**

ఈసారి ఎన్నికల సంవత్సరం కావడంతో కోడిపందేలకు ఎటువంటి ఆటంకాలు రావనే ధీమాతో భారీ స్థాయిలో నిర్వహణకు సన్నాహాలు సాగుతున్నాయి. ఇప్పటికే గోదావరి జిల్లాల



నుంచి వివిధ ప్రాంతాలను తాకిన ఈ పందేల ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉంది.

**కోళ్లకు ఉత్ప్రేరకాలు**

కొన్నేళ్ల క్రితం ఇళ్లల్లో పెంచుకున్న కోళ్లతో పందేలకు దిగేవారు. ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్ పెరిగినత తర్వాత మరింత మందికి ఈ కోడిపందేలపై ఆసక్తి పెరిగింది. సినీ, రాజకీయ సెలబ్రిటీలు కొందరు కోడిపందేలకు క్యూ కట్టడానికి ఇటీవల పెరిగిన ప్రచారమే కారణమని చెబుతున్నారు. కోడిపందేల కోసం పుంజులను సన్నద్ధం చేసే ప్రక్రియలో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కొన్ని చోట్ల కోడిపుంజులకు బరిలో దింపే ముందు ఉత్ప్రేరకాలు కూడా వాడుతుంటారని తెలుస్తోంది. ఏదిఏమైనా మూగజీవాలను హింసిచడం సరికాదని జంతుప్రేమికులు వాపోతున్నారు. ఎన్నికల ఏడాది కోళ్లపందేలు ఎలా నిర్వహిస్తారో వేచి చూడాల్సిందే.

# మానవత్వం మహోన్నతం

**జీవితంలో ఎంత సంపాదించాం.. ఎంతమంది బంధు,మిత్రులు ఉన్నారన్నది ముఖ్యంకాదు. ఇంటి సభ్యులు, ఇరుగుపొరుగు, సమాజంలోని వ్యక్తులతో ఎంత దయార్ధ్ర హృదయంతో మెలుగుతున్నామనేదే ప్రధానం. అందుకు ఆస్తులు, అంతస్తులు, హోదా, పరపతిలాంటివి ఏమీ అక్కర్లేదు.. కేవలం మనస్సుంటే చాలు.. గుక్కపట్టి ఏడుస్తున్న పసిపిల్లకు స్తన్యమిచ్చి ప్రాణాలు కాపాడిన పోలీసు కానిస్టేబుల్ ప్రియాంక ఆ కోవలోకే చెందుతారు. అలాంటి తల్లిమనస్సున్నవారే ఈ నాటి సమాజానికి అత్యవసరం.**



ఆమె



డిసెంబరు 30న రాత్రి 11.30 గంటల సమయంలో స్టేషన్‌కి ఒక యువకుడు నెలన్నర వయసున్న పాపను తీసుకొచ్చాడు.బుర్ఖా ధరించి మద్యం తాగి ఉన్న ఓ మహిళ అతనికి ఈ పాపను అప్పజెప్పి నీళ్లుతాగి వస్తానని చెప్పి ఇచ్చిందని, అయితే ఎంతసేపటికీ తిరిగిరాకపోవడంతో ఆ పాప ఏడవడం మొదలుపెట్టిందని ఆ యువకుడు తెలిపాడు. యాకత్‌పురాకు చెందిన ఆ యువకుడు పాపను ఇంటికి తీసుకెళ్లి ప్యాకెట్ పాలు తాగించేందుకు ప్రయత్నం చేశారు. కానీ, నెలన్నర వయసున్న పాప కావడంతో తాగలేదు...ఏడుపూ ఆపలేదు.దీంతో ఆ పాపను అఫ్జల్ గంజ్ పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చానని యువకుడు చెప్పాడు. పోలీసులు ఎంత ఓదార్చినా ఆ పాప ఏడుపు ఆపలేదు.ఇంతలో హెడ్ కానిస్టేబుల్ రవీంద్ర ఇంటికి ఫోన్ చేయగా.. ఆయన భార్య ప్రియాంక పాప ఏడుపు విని.. అర్ధరాత్రి స్టేషన్‌కు వచ్చి పాలిచ్చి వెళ్లారు.ఆమె బేగంపేట మహిళ పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు.

ప్రియాంక పాలు పట్టిన తర్వాత పాపను ఉస్మానియా ఆస్పత్రిలోని మెటర్నిటీ వార్డుకు తరలించారు.ఆ పాప తల్లిదండ్రుల గురించి ఆరా తీయగా.. పాప తండ్రి ఫిరోజ్‌ఖాన్ జేబు దొంగతనం కేసులో చంచల్‌గూడ జైలులో ఉన్నారని,పాపను యువకుడికి ఇచ్చిన తల్లి.. తన భర్త కోసం చంచల్‌గూడ జైలు వద్దకు వచ్చినపుడు ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలుసుకున్నారు. ఈ కుటుంబం ఉస్మానియా సమీపంలోని ఓ షెడ్డులో ఉంటున్నట్లు తెలిసింది.

ఇటీవలే తనకు యాక్సిడెంట్ కావడంతో సెలవు తీసుకొని ఇంట్లో ఉంటున్నానని, పాప ఏడుపు వినడంతో చలించి పోయానని ప్రియాంక వివరించారు. 8 నెలల బాబుకి తల్లిగా ఆ పాప బాధ ఏంటో నాకు తెలిసింది. నెలన్నర పాపకు స్తన్యం ముఖ్యం. పాలుపట్టినపుడు ఆ పాప ఎంత ఆకలితో ఉందో తెలిసిందని ప్రియాంక తెలిపారు.ఈ సంఘటనను హైదరాబాద్ పోలీసులు కూడా ధ్రువీకరించారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ రవీంద్ర, ప్రియాంక దంపతులను అభినందించారు. ఎందుకంటే ఆ అర్ధరాత్రి సమయంలో ప్రియాంక క్యాబ్ బుక్ చేసుకొని అక్కడకు రాకపోతే ఆపాప ఆకలితో ఏడ్చి..ఏడ్చి చనిపోయి ఉండేది.

## ఎస్ఆర్ఎంలో స్వచ్ఛ భారత్

**రాజధాని వార్తలు, అమరావతి :** ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం, ఏపి- అమరావతి ప్రాంగణంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు నిర్వహించిన రెండు రోజుల స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయడంతోపాటు, పరిసరాల పరిశుభ్రత పట్ల ఇతరులకు అవగాహన కలిగించాలని కోరారు. మన పరిసరాల పరిశుభ్రతపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.పర్యావరణం విషపూరితం కావడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారి, దాని ఫలితంగా ప్రతి ఏట దేశ వ్యాప్తంగా కోట్లాది రూపాయలను వైద్యం నిమిత్తం ఖర్చుచేయవలసి వస్తోందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని పూర్తిగా పరిశుభ్రమైన వాతావరణంలో ఉండచానికి విద్యార్థులు శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. విశ్వవిద్యాలయంలో స్వశ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు నిరంతరం కొనసాగించాలని తాను కోరుకుంటున్నట్లు డాక్టర్ గుణశేఖరన్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని పరిశుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రిజిస్ట్రార్ డాక్టర్ బి శివకుమార్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ అస్గార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఏపీలో టీడీపీకి రెండే సీట్లు వస్తాయి'

**ఢిల్లీ :** తెలంగాణ ఎన్నికల తర్వాత సీఎం చంద్రబాబుకు అసహనం మరింత పెరిగిందని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. తమకు తెలంగాణలో ఒక్క సీటే వచ్చినందుకు చంద్రబాబు సంతోషపడుతున్నారని, ఏపీలో టీడీపీకి రెండే సీట్లు వస్తాయని భవిష్యవాణి చెప్పారు. కాకినాడలో మహిళా కౌన్సిలర్ పట్ల చంద్రబాబు తీరు గర్హనీయమని విమర్శించారు. ఇతర పార్టీల పట్ల చంద్రబాబు తీరు ఓటమి భయాన్ని తెలియజేస్తోందన్నారు. ప్రతిపక్ష నేత జగన్‌పై దాడి కేసును ఎన్ఐఏకి అప్పగించడంతో.... నిజాలు బయటపడతాయని భయపడుతున్నారని జీవీఎల్ చెప్పారు.

## 18న తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ?



**రాజధాని వార్తలు, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు నెల రోజులు కావస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకే ఒక్క మంత్రితో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ కోసం ఎమ్మెల్యేలంతా చకోరపక్షుల్లా ఎదురుచూస్తున్నారు. కేబినెట్ లో స్థానం దక్కించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కేసీఆర్ - కేటీఆర్ లను ప్రసన్నం చేసుకునేందుకు శతవిధాలా కృషిచేస్తున్నారు. మంచి ముహూర్తాలు లేని కారణంగా ఇన్నాళ్లూ మంత్రివర్గ విస్తరణను కేసీఆర్ వాయిదా వేస్తూ వస్తున్నారు. అయితే - ఇప్పుడు ఆయన కేబినెట్ ఏర్పాటుకు మంచిరోజును ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి పూర్తి కాగానే 18న కేబినెట్‌ను విస్తరించి - అదే రోజు మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించాలని కేసీఆర్ వ్యూహరచన చేసినట్లు టీఆర్ ఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణ - శాసనసభ సమావేశాలు నిర్వహించరాదంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం చేసిన ప్రకటన - పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలపై ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు - పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికల నియమావళిని అధ్యయనం చేశారు. మంత్రివర్గ విస్తరణకు - అసెంబ్లీ సమావేశాలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఏమాత్రం అడ్డంకి రాదని అధికారులు నిర్ధారణకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ఎప్పుడైనాసరే చేసుకోవచ్చని తేల్చారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారి ఒకరు రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారని - ఎన్నికల సంఘం కూడా సీఎం కార్యాలయ వాదనతో ఏకీభవించిందని తెలుస్తోంది. దీంతో 18న మంత్రివర్గ విస్తరణ ఖాయమని ప్రచారం జరుగుతోంది.

# డిజిటల్ జీవన పత్రం అవసరం

### ప్రభుత్వ కార్యదర్శి పియూష్ కుమార్

**రాజధాని వార్తలు, అమరావతి :** ఫించనుదారులు జనవరి 1వ తేదీ, 2019 నుంచి తప్పనిసరిగా జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా డిజిటల్ జీవన పత్రం ( లైఫ్ సర్టిఫికేట్ ) సమర్పించాలని ప్రభుత్వ కార్యదర్శి పియూష్ కుమార్ బుధవారం సర్కులర్ మెమో జారీచేశారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఇంటర్ నెట్ కేంద్రాలు, మీసేవా కేంద్రాలు, ఫెన్షనర్ సర్వీస్ అసోసియేషన్స్ , గుర్తింపు పొందిన వారి వద్ద నుంచి ఫించనుదారులు డిజిటల్ జీవన పత్రం సమర్పించవచ్చని చెప్పారు. ఈ సేవలు ఉపయోగించుకున్నందుకు ఫించనుదారులే కొంత రుసుం చెల్లించాల్సి ఉంటుందని. సబ్ ట్రెజరీలు, డిస్ట్రిక్ ట్రెజరీల్లో కూడా ఫించనుదారులు డిజిటల్ జీవన పత్రాలు సమర్పించవచ్చని అన్నారు. వేలి ముద్రలు పడనివారు ఐరిష్ స్కానర్ల ద్వారా జీవన పత్రం సమర్పించవచ్చన్నారు. వేలి ముద్రలు పడకపోవడం, ఐరిష్ కూడా అందుబాటులో లేకపోతే అలాంటి వారి నుంచి భౌతికంగా జీవన పత్రం తీసుకుంటారని తెలిపారు. అలాంటి వారు, సబ్ ట్రెజరీ, ఫించను తీసుకునే బ్యాంకు పరిధిలోని గజిటెడ్ అధికారి సంతకంతో కూడిన పత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. వేలిముద్రలు పడనివారు నేరుగా సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్.టీ.వో, ఏ.టీ.వో లు పరిశీలించిన అనంతరం భౌతిక జీవన పత్రం సమర్పించవచ్చని పేర్కొన్నారు. కదలలేని పరిస్థితుల్లో ఉన్న ఫించనుదారులు ఎక్కడ ఉంటే అక్కడ నుంచే డిజిటల్, సాధ్యం కాని పక్షంలో భౌతిక జీవన పత్రం ఇస్తారన్నారు. అలా జారీ చేసిన పత్రాన్ని రిజిష్టర్ పోస్టులో సబ్ ట్రెజరీ అధికారికి పంపాల్సి ఉంటుందని వివరించారు. ఆ పత్రం ఎస్ టీ వోకు అందాక, వారు వీడియో కాలింగ్ ద్వారా ఫించనుదారుని పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని తెలియచేశారు. విదేశాల్లో నివశిస్తున్న ఫించనుదారులు అటార్నీ లేదా వారి ప్రతినిధులకు భౌతిక జీవన పత్రం ఇవ్వాలని చెప్పారు. వారు మనదేశం వచ్చినప్పుడు తప్పనిసరిగా ట్రెజరీ అధికారి ముందు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం ఫించనుదారులు డిజిటల్ లేదా భౌతికంగా జీవన పత్రం సమర్పించకపోతే వారు సమర్పించే వరకు ఫించను నిలిపివేస్తారని తెలిపారు. వచ్చేఏడాది (2020) నుంచి జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే జీవన పత్రం ఇవ్వాల్సి ఉంటుందని సర్కులర్ మెమోలో వెల్లడించారు.

## నన్ను చంపేందుకు వచ్చారు: కన్నా



**రాజధాని వార్తలు, గుంటూరు :** సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆదేశాలతో తనను చంపేందుకు టీడీపీ కార్యకర్తలు వచ్చారని బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. తన ఇంటి ముందు టీడీపీ శ్రేణుల ధర్నాపై కన్నా మాట్లాడుతూ తన మీద హత్యాయత్నంపై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. గతంలో అమిత్‌షా, జగన్, పవన్‌పై ఇప్పుడు తనపై హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. గవర్నర్ దృష్టిసారించి రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీలో ప్రజాస్వామ్యమే లేదని, వ్యవస్థలన్నింటినీ భ్రష్టుపట్టించారని విమర్శించారు. చంద్రబాబు పోలీసులతో పాలన సాగిస్తున్నారని కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## కాంగ్రెస్‌తో పొత్తు టీడీపీకి నష్టమే: ఉండవల్లి



**రాజధాని వార్తలు, అమరావతి :** తెలంగాణలో చంద్రబాబు మహాకూటమి కట్టి కేసీఆర్‌కు అధికారం కట్టబెట్టారని ఉండవల్లి అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు మైండ్ గేమ్‌లో భాగమేనని అభిప్రాయపడ్డారు. ఏపీలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీకి నష్టమేనని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే తెలుగుదేశం పార్టీకి నష్టమేనని అన్నారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్-టీడీపీ పొత్తు వికటించిందని, కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసి ఉంటే కనీసం 50 స్థానాలు గెలుచుకునేదన్నారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో చంద్రబాబు మహాకూటమి కట్టి కేసీఆర్‌కు అధికారం కట్టబెట్టారని ఉండవల్లి అన్నారు. చంద్రబాబును ఎప్పుడూ తక్కువ అంచనా వేయకూడదని.. ఆయన బోర్న్ ఫైటర్ అని అభివర్ణించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు మైండ్ గేమ్‌లో భాగమేనని అభిప్రాయపడ్డారు.

# ప్రజాసంకల్పయాత్ర ముగింపు సభ చరిత్రలో నిలిచిపోవాలి

**9న ఇచ్ఛాపురంలో జన ప్రభంజనం సృష్టించాలి : ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం పిలుపు**



**రాజధాని వార్తలు, , శ్రీకాకుళం(పీఎన్‌కాలనీ):** ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర ఈ నెల 9వ తేదీన ఇచ్ఛాపురంలో ముగియనుందని, ముగింపు సభ చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఏడాదిపైగా 3500 కిలోమీటర్లు పైచిలుకు పాదయాత్ర చేస్తూ ప్రజాసమస్యలపై జగన్ అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. చివరి బహిరంగసభ జన ప్రభంజనం సృష్టించేలా జయప్రదం చేయాలని కోరారు. శ్రీకాకుళం నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు తమ్మినేని సీతారాం అధ్యక్షతన ప్రజాసంకల్ప యాత్ర ముగింపు సభపై సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు.

## బీజేపీ నేతలు రోడ్ల మీద తిరగరు!

**కేశినేని వార్నింగ్**



**రాజధాని వార్తలు, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్‌ను తూర్పుగోదావరి జిల్లాలో బీజేపీ శ్రేణులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఆ ఘటనపై టీడీపీ నేత, పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని స్పందించారు. శాంతిమార్గంలో వెళ్లాల్సిందిగా తమకు సీఎం చంద్రబాబు సూచించారని నాని తెలిపారు. చంద్రబాబు తమకు అడ్డుపడకుంటే బీజేపీ నేతలు రోడ్లపై తిరిగే పరిస్థితే ఉండదని హెచ్చరించారు. పార్టీ అధినేత సూచనలతో టీడీపీ శ్రేణులు సంయమనం పాటిస్తున్నాయని పేర్కొన్నారు.ఏపీకి నిధుల విడుదల విషయంలో సాక్షాత్తూ ప్రధాని మోదీ అబద్ధాలు చెప్పడం సరికాదని నాని అభిప్రాయపడ్డారు. ఇచ్చిన నిధులను ఇవ్వలేదని అబద్ధాలు చెప్పాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. బీజేపీకి గత ఎన్నికలతో పోల్చుకుంటే ఓ 200 లోక్ సభ స్థానాలు తక్కువ వస్తాయని జోస్యం చెప్పారు.

## గుంటూరులో యువ జడ్జి హఠాన్మరణం



**రాజధాని వార్తలు, నరసరావుపేట:** గుంటూరు జిల్లా నరసరావుపేటలో యువ జడ్జి ఐశ్వర్య (25) హఠాన్మరణం చెందారు. ఈరోజు ఉదయం ఇంట్లో తల్లికి కాఫీ ఇస్తుండగా ఐశ్వర్య ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఐశ్వర్య పట్టణ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్నారు. కోర్టు బంగళాలోనే తల్లిదండ్రులతో కలిసి ఐశ్వర్య నివసిస్తున్నారు. నిన్న తన ఇంట్లో జారిపడిన ఆమె ఒకింత అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. కాగా ఈరోజు ఉదయం ఒక్కసారిగా కుప్పకూలిపోగా ఆస్పత్రికి తరలించేలోపే ఐశ్వర్య కన్నుమూశారు. విషయం తెలిసిన వెంటనే న్యాయవాదులు కోర్టు ప్రాంగణానికి తరలివచ్చారు.

# రహదారుల రక్త దాహం ఇంకెన్నాళ్లు?

(మొదటిపేజీ తరువాయి)

యువతపై దృష్టి సారించాల్సి ఉంది. గతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా లారీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు చేసేవారు. మద్యం సేవించి లేదా నిద్రలేమి వల్ల అర్ధరాత్రి వేళల్లో ఈ ప్రమాదాలు కనబడేవి. రెండు మూడు దశాబ్దాల క్రితం రోడ్లు చాలా ఇరుకుగా ఉండేవి. వన్ వే ఉండేది కాదు. ఆ పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు జరగడంలో అర్థం ఉంది. కానీ నేటి ఆధునిక రోజుల్లో అద్భుతమైన రహదారులు చక్కటి వన్ వే రోడ్లు మనకు దర్శనమిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే అది మన క్రమశిక్షణకు నిర్లక్ష్యానికి సంబంధించిన వ్యవహారంగా మారిపోయింది. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఓ రెండు రోజుల పాటు పోలీస్ , మోటారు వాహనాల అధికారులు హడావిడి చేస్తారు. ఆ తర్వాత మళ్లీ ఆ రోడ్లపై కనపడరు. సాంకేతికత వేగంగా వెళ్లే వాహనాలను నియంత్రించడం పెద్ద కష్టమేమీ కాదు. కాకపోతే చిత్తశుద్ధి లేకపోవడమే విచారించదగిన విషయం. హైవేలపై పెట్రోలింగ్ చేసే పోలీసు వాహనాలు ఏ టైంలో తిరుగుతాయో ఎవరికీ తెలియదు. అసలు పూర్తిగా అటువంటి విధినిర్వహణలో కొందరిని నియమిస్తే ఎంతో బాగుంటుంది. ఎన్నో ప్రాణాలను రక్షించిన వారు కాగలరు. ఇక బ్రేక్ ఇన్స్పెక్టర్ల విషయానికి వస్తే లైసెన్సులు మంజూరు తదితర అంశాలపై సీరియస్ నెస్ కనపడదు. పోలీసు , మోటారు వాహనాల అధికారుల కార్యాలయాలలో ఈ విషయాలను ప్రస్తావిస్తే చిద్విలాసంగా నవ్వుతూ సిబ్బంది కొరత అనే ఒకే ఒక మాటతో మనకు సమాధానం ఇచ్చేస్తారు. వారు చెప్పింది కూడా అక్షర సత్యమే కావచ్చు. ఉన్న సిబ్బందిని వీఐపీలు వచ్చి వెళ్లే మార్గంలో పెట్టడానికి నానా తంటాలు పడుతున్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక బృందాలను నియమించడం ఎంతవరకు సాధ్యము అన్నది మనం ఆలోచించుకోవాలి. కాబట్టి ఈ విషయాల్లో మనం తప్పు పట్టాల్సింది పాలకవర్గాలను అని చెప్పక తప్పదు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఒక ప్రత్యేకమైన విభాగాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. అగ్నిమాపక కేంద్రాల మాదిరిగా రోడ్డు ప్రమాదాల నివారణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. రహదారులపై నిత్యము ఈ విభాగం పర్యవేక్షణ చేస్తూ నిర్లక్ష్యంగా వాహనాలను నడిపే వారిని గుర్తిస్తూ కఠినమైన చర్యలు తీసుకుంటే చాలా వరకు ఈ ప్రమాదాలు తగ్గుముఖం పట్టగలవు. ప్రమాదాల విషయంలో కేవలం అధికారులను పాలకపక్షాలనే కాకుండా వివిధ కాలేజీల యూనివర్సిటీల యాజమాన్యాలను కార్నర్ చేయాల్సి ఉంది. సెల్ఫోన్లను కళాశాలలోకి అనుమతించని యాజమాన్యాలు స్పీడ్ కార్ లను స్పోర్ట్స్ బైక్ లను ఎలా అనుమతిస్తున్నారు. ఒకవేళ తప్పనిసరి అయితే ఆయా విషయాలలో వారికి కొన్ని పరిమితులను నియమావళిని రూపొందించి ఇవ్వాలి లేదా వారి తల్లిదండ్రులను పిలిపించి తగు సూచనలు జాగ్రత్తలు వివరించాలి. ఒకే బైక్ మీద ముగ్గురు నలుగురు వెళ్లే కుర్రకారును పట్టుకొని తగిన విధంగా చర్యలు తీసుకోవాలి. వీలుంటే క్లాసు నుండి ఒకటి రెండు రోజులు సస్పెండ్ చేయగలగాలి. ఇక తల్లిదండ్రులు కూడా తమ పుత్రరత్నాల పైప్రేమను తగ్గించుకోవాలి. అడగగానే వివిధ రకాల వాహనాలను కొనుగోలు చేసి ఇవ్వకూడదు. ఎందుకు ఇవ్వడం లేదో వివరించి చెప్పాలి. చదువు పూర్తయి జీవితంలో స్థిరపడ్డాక ఓ మంచి కారును బహుమతిగా ఇస్తానని చెప్పవచ్చు. ఇలాంటి నియంత్రణ తల్లిదండ్రులకు లేకుంటే ఇంటర్మీడియట్ చదువుకునే వయసులోనే వారు పుత్రశోకాన్ని అందిస్తారని మరవకూడదు. సామాజిక మాధ్యమాలు గాని ఇతర ప్రచార సాధనాలు గాని తమపై ఈ విషయంలో అపారమైన బాధ్యత ఉందని మరవకూడదు. యువతను హెచ్చరిస్తూ కొన్ని ప్రకటనలను అందివ్వగలిగితే మంచిది. మన జీవితం ఎంత విలువైనదో తెలిసి వచ్చేలాగా సృజనాత్మకతతో కూడిన ప్రకటనలను అందించాలి. వాహనాలు మనకోసమే గాని వాహనం కోసం మనం కాదు అనే విషయాన్ని ముందు వారికి నేర్పించాలి. వీలుంటే పదవ తరగతి నుంచే ట్రాఫిక్ విషయాల్లోనూ వాహనాలు నడిపే విషయంలోనూ తరగతి గదుల్లో బోధించాల్సి ఉంది. మరి ముఖ్యంగా కార్పొరేట్ కళాశాలల్లో నిత్యం ర్యాంకుల గొడవే గానీ ఇటువంటి సామాజిక స్పృహ కలిగిన అంశాలను బోధించక పోవటం విచారకరం.

## జగన్‌ను కలవనున్న అలీ



**రాజధాని వార్తలు, అమరావతి:** సినీ హాస్యనటుడు అలీ శనివారం వైకాపా అధ్యక్షుడు జగన్‌ను కలవనున్నారు. మొదట పార్టీ మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని పశ్చిమగోదావరిలో కలిసి అక్కడి నుంచి జగన్ వద్దకు వెళతారని సమాచారం. ఈ నెల 9న పార్టీలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇటీవల జగన్‌తో అలీ భేటీ అయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన వైకాపాలో చేరుతారన్న ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో ఆయన జగన్‌ను కలవనున్నారు.

# గ్రూప్ -1 పోస్టుల వివరాలు

**గ్రూప్-1 సర్వీసులు పోస్టులు 169**

- **పోస్టులు :** డిప్యూటీ కలెక్టర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (సివిల్), డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ (మెన్), డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీర్లు, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ / అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, రీజిన్ ట్రాన్స్‌ఫోర్ట్ ఆఫీసర్లు తదితరాలు...
- **అర్హత :** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ. కొన్ని పోస్టులకు కమిషన్ నిర్దేశించిన ఇతర అర్హతలు ఉండాలి. అవి.. డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ / అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్.
- **వయసు :** 18- 42 ఏళ్ల మధ్య ఉండాలి (జూలై 1, 2018 నాటికి). యూనిఫామ్ పోస్టులకు వయోపరిమితి వేర్వేరుగా ఉంటుంది అవి...
- **డీఎస్పీ పోస్టులకు :** 21-28 ఏళ్లు, డీఎస్పీ జైల్స్ (పురుషులు) : 18-28 ఏళ్లు, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్: 21 -28 ఏళ్లు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్: 18-26 ఏళ్లు.యూనిఫామ్ పోస్టు లకు నిర్దేశించిన విధంగా శారీరక ప్రమాణాలు కూడా తప్పనిసరి.
- **ఎంపిక :** ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, మెయిన్ ఎగ్జామినేషన్, ఓరల్ టెస్ట్ (ఇంటర్వ్యూ) ఆధారంగా మొత్తం ప్రక్రియకు 825 మార్కులు కేటాయించారు. స్క్రీమింగ్ టెస్ట్‌లో రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌లో 120 ప్రశ్నలు 120 మార్కులకు ఉంటాయి. మెయిన్స్ లో లాంగ్వేజెస్‌తో కలిపి ఏడు పేపర్లు ఉంటాయి అవి... తెలుగు (150 మార్కులు), ఇంగ్లీష్ (150 మార్కులు), పేపర్-1 జనరల్ ఎస్సే (150 మార్కులు), పేపర్-2 హిస్టరీ-జాగ్రఫీ (150 మార్కులు), పేపర్-3 పాలిటీ (150 మార్కులు), పేపర్-4 ఎకానమీ (150 మార్కులు), పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ (150 మార్కులు). ఇంటర్వ్యూకు 75 మార్కులు కేటాయించారు.
- **ప్రిలిమినరీ ఎగ్జామ్ తేదీ :** మార్చి 10,2019.
- **మెయిన్ ఎగ్జామ్ తేదీ :** 2019 జూన్ 10 నుంచి 22 వరకు.
- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్.
- **ఫీజు :** అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.250; ఎగ్జామినేషన్ ఫీజు రూ.120.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ తేదీ:** జనవరి 7,2019.
- **ఫీజు చెల్లించడానికి చివరి తేదీ :** జనవరి 27, 2019.
- **దరఖాస్తుకు చివరి తేదీ :** జనవరి 28, 2019.

## ముందుకుసాగని రబీ

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లడంలేదు. తూర్పుగోదావరిజిల్లాలో 36శాతం పనులు జరిగాయి. ఇక్కడ 2.28లక్షల హెక్టార్లకుగాను 83వేల హెక్టార్లలో నాట్లు వేశారు. విజయనగరం జిల్లాలో 37శాతం, విశాఖపట్నం జిల్లాలో 48శాతం, నెల్లూరు జిల్లాలో 41శాతం పనులు మాత్రమే అయ్యాయి. రబీ సాగు పనుల్లో ఈ ఐదు జిల్లాలు అథమస్థానంలో ఉన్నాయి.

**ఏడు జిల్లాల్లో కొంత మెరుగ్గా**

రాష్ట్రంలో ఏడు జిల్లాల్లో సాగు పనులు కొంత మెరుగ్గా ఉన్నాయి. అనంతపురం జిల్లాలో 89శాతం, కడప జిల్లాలో 83శాతం, కర్నూలు 71శాతం, శ్రీకాకుళం 81శాతం, పశ్చిమగోదావరి 64శాతం, కృష్ణా 63శాతం, ప్రకాశం జిల్లాలో 79శాతం పనులు పూర్తి చేయగలిగారు.

**చిత్తూరుజిల్లాలో అత్యధికంగా**

రాష్ట్రంలో రబీలో చిత్తూరు జిల్లాలో అత్యధికంగా సాగు జరిగింది. 194శాతం సాగు పనులు చేశారు. 67,494 హెక్టార్లలో సాగు చేయాల్సిఉండగా 1.31లక్షల హెక్టార్లలో నాట్లు వేశారు. సెప్టెంబరు నెలలో ఎక్కువగా వర్షాలు కురవడంతో ఈ ప్రాంతంలో కొంత మేలు జరిగింది. దీనిలో ఎక్కువగా మెట్టపంటలైన ఉలవలు, మినుము, పెసర, వేరుశనగ వంటి పంటలను రైతాంగం సాగు చేసింది.

# నియంతలా వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ

### డిప్యూటి మేయర్ బి. ఆరిపుల్లా



**రాజధాని వార్తలు, కడప :** దేశంలో ప్రజాస్వామ్యం అంతం అయినట్లుందని, దేశ ప్రధాని మోడీ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని డిప్యూటీ మేయర్ బి. ఆరిపుల్లా పేర్కొన్నారు. ఈ రోజు స్థానిక టీడీపి కార్యాలయములో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో అత్యున్నత చట్ట సభలైన పార్లమెంటులో ఒక ప్రధాని ఇచ్చిన విభజన హామీలను అమలు పరచడంపై కేంద్ర ప్రభుత్వం మోడి వైఖరిని నిరసిస్తూ బేస్తవారం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, హోదా సాదన సమితి నాయకులు ప్రజాస్వామ్య యుతంగా ఢిల్లీలో ధర్నా చేస్తుంటే వారిపై లాఠీఛార్జి జరిపి పోరాటాలను అనచాలని చూస్తున్న ప్రధాని ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోరాటం చేస్తున్న వారిపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆరిపుల్లా పేర్కొన్నారు.

**పార్లమెంటు సభ్యుల సస్పెన్షన్ అన్యాయం**

రాష్ట్ర హక్కుల కొరకు పోరాడుతున్న తెదేపా లోక్‌సభ సభ్యులను 4 రోజుల పాటు సభ నుండి సస్పెండ్ చేయడం అన్యాయమని, ఇది కేంద్ర ప్రభుత్వ అనచివేత ధోరణికి నిదర్శమని డిప్యూటీ మేయర్ ఆరిపుల్లా పేర్కొన్నారు. సమావేశంలో ఆరిపుల్లాతోపాటు జిల్లా మాజీ కార్యదర్శి షేక్ ముక్తియార్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లాబకష్, తెదేపా నాయకులు సునీల్ కుమార్, గౌస్‌పీరో, జబీర్, తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ వినియోగదారుల హక్కులు

కొత్త కేబుల్ ధరలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. జనవరి 31 వరకూ పాత ధరలే ఉంటాయి. కొత్త నిబంధనలు అమలు చేయడానికి కేబుల్ ఆపరేటర్లు, ఎమ్మెస్వోలకు తగిన సమయం ఇవ్వడానికి వీలుగా గడువును సడలించారు. లేదంటే 2018 డిసెంబర్ 29 నుంచే అమలు చేయాల్సి ఉంది.. బిల్లులు పెరగడం, కేబుల్ కనెక్షన్ విషయంలో వినియోగదారులకు ఉన్న హక్కులను ఇక్కడ అందిస్తున్నాం.

**గరిష్ట ధర రూ.19**

కొత్తగా కేబుల్ కనెక్షన్ తీసుకుంటుంటే, సెట్ టాప్ బాక్సును వాయిదా పద్ధతిలో లేదా అద్దె పద్ధతిలో కూడా తీసుకోవచ్చు. కచ్చితంగా కొనాలన్న నిబంధన లేదు. ఏ పే చానల్ అయినా గరిష్టంగా 19 రూపాయలు మాత్రమే వసూలు చేయగలదు. అంత కంటే తక్కువ కూడా చేయవచ్చు. ఎక్కువ మాత్రం చేయకూడదు. కొత్త నిబంధనల ప్రకారం 100 ఉచిత చానళ్లు తప్పనిసరిగా ఇవ్వాలి. అందులో 26 దూరదర్శన్ చానళ్లే ఉంటాయి. ఈ వంద చానళ్లకీ కలిపి 130 రూపాయలు, 18 శాతం జీఎస్టీ అంటే మొత్తం 153.40 రూపాయలు చెల్లించాలి. ఈ ఉచిత చానళ్లను ఎంపిక చేసుకునే హక్కు వినియోగదారుడికి ఉంది. వంద చానళ్ల కంటే ఎక్కువ ఉచిత చానళ్లను ఎంపిక చేసుకునే హక్కు కూడా వినియోగదారుడికి ఉంది. వందకు పైన ఇంకో 25 ఉచిత చానళ్లు కోరుకుంటే దానికి మరో 20 రూపాయలు ఎక్కువ బిల్లు కట్టాలి.




సాధారణంగా ఈ అవసరం ఎక్కువ మందికి రాదు. ప్రతీ చానల్ కీ విడివిడి ధర ఉంటుంది. లేదంటే ఒకే గ్రూపుకు చెందిన చానళ్లు నాలుగైదింటికి కలిపి ఒక ధర ఇవ్వవచ్చు. ప్రతీ ఆపరేటరూ మీ దగ్గరకు ఒక చానళ్ల లిస్టు తేవాలి. అందులో తాను అందిస్తోన్న చానళ్ల పేర్లు, వాటి ధరలూ ఉంటాయి. అందులో మీకు ఏది కావాలో టిక్ పెట్టి కింద సంతకం పెట్టాలి. ఈ కాపీ మీ దగ్గర ఒకటి, ఆపరేటర్ దగ్గర ఒకటీ ఉండాలి. కేబుల్ యాక్టివేషన్ చార్జీలు 350 రూపాయలకు మించకూడదు. అన్నిటికీ బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి. నెల నెలా కట్టే డబ్బులతో సహా. మీకిచ్చే కార్డులో మొత్తం చానళ్ల పట్టిక, వాటి ధరలు, గ్రూపు చానళ్ల ధరలు, మీ ఎంపికను మీ నెలవారీ బిల్లూ – మొత్తం ఉండాలి. ఈ కార్డు ఒక కాపీ వినియోగదారుడి దగ్గరా, ఇంకో కాపీ ఆపరేటర్ దగ్గరా ఉండాలి. అన్ని రకాల నిబంధనలు ముద్రించిన కాగితం ఇవ్వాలి. అన్ని రకాల రేట్లు, రూల్స్ గురించి వివరించి చెప్పాలి. ఫిర్యాదు చేస్తే 8 గంటల్లో సర్వీసు సమస్య పరిష్కరించాలి. ఏదైనా పే చానల్ ప్రసారాలు ఆగిపోతే ఆ డబ్బు వసూలు చేయకూడదు. కానీ దాని బదులు అంతే ధర ఉన్న వేరే పే చానల్ కావాలంటే ఇవ్వవచ్చు లేదా తీసుకోవచ్చు. ఫిర్యాదులకు సంబంధించిన నంబర్లు ఇవ్వాలి, వెబ్ సైట్ ఏర్పాటు చేయాలి. చానళ్ల మార్పిడి రాతపూర్వకంగా ఉండాలి, 72 గంటల్లో జరగాలి. నెల కంటే ఎక్కువ రోజులు చానల్ చూడకపోతే ఆ నెల బిల్లు కట్టక్కర్లేదు. కానీ ఆ విషయం 15 రోజుల ముందే ఆపరేటర్ కి చెప్పాలి. కానీ మళ్లీ రీ కనెక్షన్ కి మూడు నెలల లోపు అయితే 25 రూపాయలు, మూడు నెలలు దాటితే 100 రూపాయలు కట్టాలి. ఈ ఏర్పాట్లు కేబుల్ ఆపరేటర్ లేదా ఎమ్మెస్వో (ఎమ్మెస్వో అంటే చానల్ కీ కేబుల్ ఆపరేటర్ కీ మధ్యలో ఉండే డిస్ట్రిబ్యూటర్ వంటి వారు)లు చేయాలి.

## తెలుగు చానళ్ల ధరలు

**ఈటీవీ ప్యాకేజ్**

1) ఈటీవీ17.00 2) ఈటీవీ ప్లస్7.003) ఈటీవీ సినిమా6.004) ఈటీవీ అభిరుచి2.005) ఈటీవీ లైఫ్1.006) ఈటీవీ ఆంధ్రప్రదేశ్1.007) ఈటీవీ తెలంగాణ1.00

**పాకేజ్/బొకే ధర24.00**

**స్టార్ తెలుగు**

1) మా టీవీ19.002) మా మూవీస్10.003) మా గోల్డ్2.004) మా మ్యూజిక్1.005) స్టార్ స్పోర్ట్స్ 1 తెలుగు19.006) స్టార్ స్పోర్ట్స్ 26.007) స్టార్ స్పోర్ట్స్ 34.00 8) నేషనల్ జాగ్రఫిక్2.009) నాట్ జియో వైల్డ్1.0010) స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్1.00

**పాకేజ్/బొకే ధర39.00**

**జెమిని**

1) జెమినీ టీవీ 19.0 02) జెమినీ మూవీస 17.003) జెమినీ కామెడీ5.004) జెమినీ లైఫ్5.005) జెమిని మ్యూజిక్4.006) ఖుషి టీవీ4.007) జెమిని న్యూస్0.10

**పాకేజ్/బొకే ధర30.00**

**జీ ప్రైమ్ ప్యాక్**

1) జీ తెలుగు 19.002) జీ సినిమాలు 10.003) లివింగ్ ఫుడ్జ్4.004) జీ యాక్షన్1.005) జీ ఇటిసి1.006) జీ వియాన్1.007) జీ న్యూస్0.508) జీ హిందుస్తాన్0.509) జీ కేరళమ్0.10

**పాకేజ్/బొకే ధర20.00**

**నెలవారీ బిల్లు**

ప్యాకేజీ, ధరల వివరాలు: 100 ఉచిత చానల్స్, 153.40, జెమినీ బొకే 35.40, ఈటీవీ బొకే 28.32, స్టార్ తెలుగు బొకే 46.02, జీ ప్రైమ్ పాక్ బొకే 23.60,

**మొత్తం బిల్లు 286.74**

## ప్రవాసాంధ్రులకు ఏపీఎన్ఆర్టీ సేవలు



**రాజధాని వార్తలు అమరావతి :** విదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు ఏపీఎన్ఆర్టీ వివిధ సేవలు అందిస్తుంది. ప్రవాసాంధ్ర భరోసా బీమా వల్ల ప్రవాసాంధ్రులకు ఎన్నో లాభాలు ఉన్నాయి. ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో ఇటీవల కడప జిల్లా అంతర్జాతీయ నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ మేడ మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సుమారు 400 మంది వినియోగించుకున్నారు. ఏపీఎన్ఆర్టీ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ వింగ్ డైరెక్టర్ డా.విజయ మూల్పూర్, డా. టి జే గౌతమ్ దంపతులు మరియు రాజంపేట లో ఇతర ప్రముఖ వైద్యులు సేవలందించారు.

## 31 ఏళ్ల తర్వాత..

## మూగబోనున్న ఆకాశవాణి జాతీయ ఛానల్!

**నిర్వహణ వ్యయం తగ్గింపులో భాగంగా మూసివేత**

**రాజధాని వార్తలు అమరావతి :** ప్రభుత్వ రంగ ఆలిండియా రేడియో(ఏఐఆర్)కు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రసారాల హేతుబద్ధీకరణ, నిర్వహణ వ్యయం తగ్గింపులో భాగంగా ఏఐఆర్ జాతీయ ఛానల్ ను మూసివేయాలని ప్రసార సంస్థ ప్రసారభారతి నిర్ణయించింది. ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు, సంప్రదింపులు జరిపిన అనంతరం ప్రసారభారతి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని గత నెల 24న ఏఐఆర్ డైరెక్టరేట్‌కు తెలియజేసింది.

దీంతో ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ జనరల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీటిని వెంటనే అమలు చేయాలని ఆలిండియా రేడియోను ఆదేశించారు. అలాగే అకాడమీస్ ఆఫ్ బ్రాడ్ కాస్టింగ్ అండ్ మల్టీ మీడియాను కూడా మూసివేయాలని ప్రసారభారతి నిర్ణయించింది. అలాగే అహ్మదాబాద్ హైదరాబాద్, లక్నో, షిల్లాంగ్, తిరువనంతపురం నగరాల్లోని ప్రాంతీయ శిక్షణా అకాడమీలను రద్దు చేయనుంది. ఇది తక్షణమే అమల్లోకి రానుంది. తోడాపూర్, నాగపూర్ సహా ఇతర నగరాల్లోని సిబ్బందిని వేరే ప్రాంతాల్లోని ఆఫీసుల్లో సర్దుబాటు చేయనుంది. ఈ విషయమై ఏఐఆర్ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ.. జాతీయ ఛానల్‌కు సంబంధించిన ట్రాన్స్‌మీటర్లు బలహీనంగా ఉండటం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



# 9న 'ఎన్టీఆర్' విడుదల

సంక్రాంతికి విడుదల కాబోతున్న భారీ చిత్రాలలో నందమూరి బాలకృష్ణ నటిస్తున్న ఎన్టీఆర్ బయోపిక్ ఒకటి. ఆయన తన తండ్రి ఎన్టీఆర్ పాత్రలో నటిస్తుండడంతో ప్రాధాన్యత నెలకొంది. ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగ విశేషాలు వెండి తెరపై చూసేందుకు అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. తొమ్మిది మంది హీరోయిన్లు, రానా, సుమంత్ లాంటి స్టార్స్ నటిస్తున్న ఈ చిత్రం భారీ అంచనాల నడుమ జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఎన్టీఆర్ బయోపిక్ చిత్రం గురించి బాలకృష్ణ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ఏడాది క్రితం మా అల్లుడు లోకేష్ నిమ్మకూరులో ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభిస్తుంటే అక్కడకు వెళ్ళా. మీడియాకు ఎన్టీఆర్

**నాకు ఆ ఆలోచనే లేదు : బాలకృష్ణ**

బయోపిక్ చేయబోతున్నట్లు చెప్పాను. నా ప్రమేయం లేకుండానే ఆ మాట వచ్చిందని బాలయ్య తెలిపాడు.

భారీ బడ్జెట్, తారాగణం ఈ చిత్రంలో బాలయ్య ఎన్టీఆర్ పాత్రలో నటిస్తుండగా, చంద్రబాబు రోల్ లో దగ్గుబాటి రానా నటిస్తున్నాడు. సుమంత్ ఏఎన్నార్ గా కనిపించబోతున్నాడు. ఎన్టీఆర్ సతీమణిగా విద్యాబాలన్, సావిత్రి పాత్రలో నిత్య మీనన్, శ్రీదేవి పాత్రలో రకుల్ ప్రీత్ ఇలా తొమ్మిది మంది హీరోయిన్లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బాలయ్య ఖర్చుకు వెనకాడకుండా ఈ చిత్రాన్ని రూపొందించారు. దర్శకుడు క్రిష్ ఎన్టీఆర్ జీవితాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించబోతున్నట్లు తెలుస్తోంది.

**నిజం కక్కలేని బయోపిక్ ఎందుకు? : నాగబాబు**

ఓ వైపు తెలుగులో వరుసగా బయోపిక్ చిత్రాలు విడుదలవుతున్న వేళ మెగా బ్రదర్ నాగబాబు సోషల్ మీడియాలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు బాలయ్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఎన్టీఆర్ బయోపిక్ గురించే అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం బాలకృష్ణ ఎవరో తనకు తెలియదు? అంటూ వ్యాఖ్యానించడం ద్వారా మీడియాలో చర్చనీయాంశం అయిన నాగబాబు ఇపుడు బాలయ్య




నటిస్తున్న బయోపిక్ చిత్రాన్ని టార్గెట్ చేస్తూ పరోక్ష వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అయింది.

**నిజం కక్కలేని బయోపిక్కులొద్దమ్మా...**
**కట్టు కథలు కొన్ని.. కల్పనలు కొన్ని..**
**చుట్ట నేల.. మూట కట్టనేల..?**
**నిజం కక్కలేని బయోపిక్కులొద్దమ్మా..**
**విశ్వధాభి రామ వినరా మామ...**

(కవిత్వాలు మాకూ వచ్చుండోయ్) అంటూ ఓ పోస్టు పెట్టారు.

ఇక పై వరుస సెటైర్లు తన పోస్టులో స్టే ట్యూన్డ్ అని వ్యాఖ్యానించడం ద్వారా.... ఇకపై తన సోషల్ మీడియా పేజీ నుంచి ఇలాంటి వరుస సెటైర్లు వస్తాయని చెప్పకనే చెప్పారు మెగా బ్రదర్. మరి ఇకపై నాగబాబు వదిలే కవిత్వాలు ఎలా ఉండబోతున్నాయో చూడాలి. నాగబాబు రాసిన ఈ కవితకు మెగా అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. వేలాదిగా ఈ కవితను షేర్ చేస్తూ, కామెంట్స్ చేస్తూ నాగబాబుపై ప్రశంసలు గుప్పిస్తుంది. చివరకు ఇది ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో చూడాలి .

**నాకే దూల తీరింది : రానా**

ఎన్టీ రామారావు బయోపిక్ ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలో నటించిన పలువురు స్టార్స్ ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. బాలకృష్ణతో పాటు కళ్యాణ్ రామ్, సుమంత్, రానాలు సినిమా ప్రమోషన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ..

మీ అందరికి మంచి పాత్రలు వచ్చాయి .. మీరు మీ తండ్రులు, తాతల పాత్రలను చేసి బాగానే ఉన్నారు. కాని నాకు చంద్రబాబు నాయుడు గారి పాత్ర ఇవ్వడంతో దూల తీరిపోయింది అంటూ నవ్వుతూ సరదా కామెంట్ చేశాడు. నాకు క్రిష్ ఈ పాత్ర గురించి చెప్పగానే ఎన్టీఆర్ గారిపై ఉన్న అభిమానంతో కాదనలేక పోయాను. ఈ చిత్రం కోసం చాలా హోం వర్క్ చేయాల్సి వచ్చింది. చంద్రబాబు ముందుకు తీసుకు వెళ్లి కూర్చోబెట్టారు. ఆయన చాలా విషయాలు చెప్పారు. ఆయన ఇచ్చిన ఇన్‌పుట్స్ వల్ల ఈ పాత్ర చేయడం నాకు ఈజీ అయ్యిందన్నాడు.

బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటించిన 'ఎన్టీఆర్' చిత్రంలో బసవతారకం పాత్రను విద్యాబాలన్, ఏఎన్నార్ పాత్రను సుమంత్, హరికృష్ణ పాత్రను కళ్యాణ్ రామ్‌లతో పాటు ఇంకా పలువురు స్టార్స్ ఈ చిత్రంలో కనిపించబోతున్నారు. 'ఎన్టీఆర్' రెండవ పార్ట్ 'ఎన్టీఆర్ మహానాయకుడు' చిత్రం ఫిబ్రవరి 7న భారీ ఎత్తున విడుదల కాబోతుంది. ఈ రెండు పార్ట్ లకు సంబంధించిన బిజినెస్ పెద్ద ఎత్తున ఇప్పటికే జరిగింది.

ఇది ఇలా ఉండగా 'లక్ష్మీస్ఎన్టీఆర్' పేరుతో రాంగోపాల్ వర్మ అసలు కథ బయటపెడతానంటున్నారు. ఇదే సమయంలో వెన్నుపోటు..అంటూ ఒక పాటను కూడా రిలీజ్ చేశారు. ఈ సినిమాను జనవరి 24న విడుదల కానుంది. క్రిష్ దర్శకత్వం వహించిన ఎన్టీఆర్ సినిమాపై




సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కామెంట్లు చూడండి..

– బోస్

## ఎన్నికల కోసం

# రూ.2000 నోటు ముద్రణ నిలిపివేత

**రాజకీయపార్టీలు ప్రజలకు ఏమి కావాలో పట్టించుకోవడం మానేశాయి. వారి అధికారం కోసం ఏం చేయాలో మాత్రమే వంటబట్టించుకున్నాయి. ఈ ప్రక్రియలో బీజేపీది అందవేసిన చేయి. ఏడురాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే ముందు పెద్దనోట్లు రద్దు చేసి, విపక్షాలను దెబ్బకొట్టిన బీజేపీ, సార్వత్రిక ఎన్నికలకు దగ్గరవుతున్న వేళ, రూ. 2000 నోటు ముద్రణను నిలిపి వేశామని ప్రకటించింది.**



**2017 ఫిబ్రవరి 4న** పంజాబ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా, 15న ఉత్తరాఖండ్ ఎన్నికలు జరిగాయి. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 9 వరకు ఐదు దశల్లో ఉత్తరప్రదేశ్ ఎన్నికలు జరగగా, మార్చి 4 నుంచి 8వరకు మణిపూర్, నవంబరు 9 నుంచి 2017 వరకు హిమాచల్ ప్రదేశ్, అదేఏడాది డిసెంబరు 7 నుంచి 14 వరకు పంజాబ్ ఎన్నికలు నిర్వహించారు. వీటి నిర్వహణకు ముందు 2016 నవంబరు 8న ప్రధాని మోడీ పెద్దనోట్లను రద్దు చేస్తూ ఆకస్మిక నిర్ణయాన్ని ప్రకటించారు. వాస్తవానికి రూ. 2000నోటును రద్దు చేస్తారన్న పుకారు చాలా రోజులుగా వైరల్ అవుతోంది.

ఈ నోట్ల ప్రింటింగ్ ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) ఆపేసినట్లు సమాచారం. ఔను. జారీ చేసిన రెండేళ్లకే రూ.2000 నోటు ప్రింటింగ్ ను కేంద్ర ప్రభుత్వం ఆపేసింది. నవంబర్ 2016లో పెద్దనోట్ల రద్దు తర్వాత రూ.2000 నోట్లను ప్రవేశపెట్టారు. పెద్దనోట్ల రద్దు కారణంగా నగదు కష్టాలను తీర్చేందుకు పెద్ద నోటును మార్కెట్లోకి వదిలారు. కానీ మార్కెట్లోకి వచ్చిన రెండేళ్లకే రూ.2000 నోటు ముద్రణను ఆపేయడం జరిగింది. ఈ నోటుని ప్రవేశపెట్టడంపై మోడీ సర్కార్ ఎన్నో విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. కేంద్రం రూ.2000 పెద్ద నోటును లాంచ్ చేయడాన్ని ప్రతిపక్షాలతో పాటు ఆర్థిక నిపుణులు – విశ్లేషకులు సైతం తీవ్రంగా విమర్శించారు. కోటక్ మహింద్ర మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ కోటక్ సైతం రూ.1000 నోటును రద్దుచేసి రూ.2000 నోటును జారీ చేయడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు. రూ.2000 నోట్లతో మనీ లాండరింగ్ – పన్ను ఎగవేత సులువవుతుందని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించాయి. ఏప్రిల్ 2018లో ఆదాయపన్ను శాఖ అనేక నగరాల్లో జరిపిన దాడుల్లో రూ.2000 నోట్ల రూపంలో భారీగా నగదు బయటపడటంతో ఈ ఆరోపణ నిజమేనని తేలింది. ఆదాయపన్ను శాఖ కూడా ఈ విషయాన్ని అంగీకరించింది. ప్రభుత్వం నల్లధనాన్ని నియంత్రించేందుకు రూ.1000 నోట్లను నిషేధించి ఆ స్థానంలో రూ.2000 నోట్లను ప్రవేశపెట్టింది. రూ.2000 వంటి పెద్ద నోటు ద్వారా ప్రభుత్వం బ్లాక్ మనీని ఎలా నియంత్రిస్తుందనేది ఎవరికీ అర్థం కాలేదు.

2018 మార్చి నాటికి రూ.18.03 లక్షల కోట్ల నగదు మార్కెట్లో చలామణిలో ఉంటే అందులో 37 శాతం(రూ.6.73 లక్షల కోట్లు) రూ.2000 నోట్లు కాగా – 43 శాతం(రూ.7.73 లక్షల కోట్లు) రూ.500 నోట్లు కాగా మిగిలినవన్నీ చిన్న నోట్లే. ఆగస్ట్ 2018లో జారీ చేసిన ఆర్బీఐ వార్షిక నివేదికలో 7.8 కోట్ల రూ.2000 నోట్లను 2017-18 కాలంలో సర్క్యులేషన్ లోకి చేర్చారు. రిపోర్ట్ ప్రకారం మార్చి 2018లో రూ.2000 నోట్ల సర్క్యులేషన్ తగ్గింది. మార్చి 2017తో పోలిస్తే మార్చి 2018లో రూ.2000 నోట్ల సర్క్యులేషన్ లో 13% తగ్గుదల కనిపించింది. మార్చి 2017లో రూ.2000 నోట్లు 50.2% సర్క్యులేషన్ లో ఉన్నాయి. అదే 2018లో ఇది రూ.37.3%కి తగ్గింది. రూ.2000 నోట్లతో ట్యాక్స్ ఎగ్గొట్టడం సామాన్యంగా మారింది. ఏది ఏమైనా 2000 నోటును ఎందుకు ప్రవేశపెట్టారో, ఎందుకు నిలిపివేశారో చాయ్ వాలాకే తెలియాలి.

# అలిగిన మంత్రి అఖిలప్రియ

## తన అనుచరుల ఇళ్లల్లో తనిఖీలు చేయడంపై గుస్సా



**రాజధాని వార్తలు, ఆళ్లగడ్డ:** మంత్రి అఖిలప్రియ అలకబూనారు. తన అనుచరుల ఇళ్లల్లో పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేశారన్న కోపంతో గన్‌మెన్‌లను వెనక్కి పంపించి, నిరసన వ్యక్తం చేస్తున్నారు. తనకు రక్షణగా వస్తున్న స్థానిక పోలీసులను సైతం వెంట రావద్దని పంపించేశారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత ఆళ్లగడ్డలోని వివిధ పార్టీల ద్వితీయ శ్రేణి నేతల ఇళ్లల్లో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. మంత్రి అఖిలప్రియ అనుచరుల ఇళ్లల్లోనూ సోదాలు జరిపారు. దీంతో సదరు వ్యక్తులు మంత్రికి ఫిర్యాదు చేశారు. ఆమె స్థానిక పోలీసులను అడగ్గా.. పై అధికారుల ఆదేశాల మేరకు అనుమానమున్న అందరి ఇళ్లల్లోనూ సోదాలు చేశామని చెప్పారు. తన వర్గీయుల ఇళ్లపైనే ఆకస్మిక దాడులు నిర్వహిస్తారా? అంటూ గురువారం రాత్రి గన్‌మెన్‌లను పిలిచి.. వెళ్లిపోవాలని అఖిలప్రియ ఆదేశించారు.

గన్‌మెన్‌లు ఉన్నతాధికారులకు చెప్పగా, వారు మంత్రితో మాట్లాడి నచ్చజెప్పేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. అయినప్పటికీ శాంతించని మంత్రి ముందు గన్‌మెన్‌లు బయటకు వెళ్లాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తోడెండ్లపల్లి, రుద్రవరం మండలం నరసాపురం గ్రామాల్లో సభల్లో మంత్రి అఖిలప్రియ పాల్గొన్నారు. అనంతరం ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న మంత్రికి భద్రత కల్పించేందుకు స్థానిక ఎస్ఐలు, పోలీసులు వెంట రావడంతో మంత్రి మరోసారి మండిపడ్డారు. అన్ని పార్టీలకు చెందిన అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లల్లో సాధారణ తనిఖీలు నిర్వహించారు. అధికార పార్టీ నేతలు మాత్రమే అసంతృప్తితో ఉండడం గమనార్హం.




Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com